# బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే

### రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం

**ఆలూరు,ఏప్రిల్ 11,ప్రభాతవార్త :** బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. మంగళవారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మంత్రి గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే అంటరానితనాన్ని రూపు మాపడానికి నిరంతరం కృషి చేసిన సామాజిక గొప్ప సంస్కర్త,మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శి,నిత్య స్ఫూర్తి ప్రధాత జ్యోతిరావు పూలే అని అన్నారు. ఆయన చేసిన సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో దేవరగట్టు ఆలయ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు,మండల కన్వీనర్ వీరేష్, కోకన్వీనర్ హనుమయ్య,సచివాలయ కన్వీనర్ ఈరన్న,నాయకులు దీపక్,వీరేష్,ఎల్లప్ప, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




కర్నూలు । నంద్యాల

వార్త

12 ఏప్రిల్, 2023 బుధవారం పేజీలు 4


## జ్యోతిరావు పూలే అశయాలు కొనసాగిస్తాం

**– టిజి భరత్**

**కర్నూలు న్యూసిటి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** మహాత్మ జ్యోతిరావు పూలే అశయాలు కొనసాగిస్తామని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ టి జి భరత్ అన్నారు. జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. అంతకుముందు బిర్లాగేట్‌లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈకార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి కోట్ల జయ సూర్యప్రకాష్‌రెడ్డి, పార్లమెంటు అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కోడుమూరు ఇంచార్జీ అకెపోగు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. సోమిశెట్టి మాట్లా డుతూ జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో మేమంతా నడుస్తామన్నారు. కోట్ల సూర్య ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల కోసం పోరాడిన వ్యక్తి జ్యోతిరావు పూలే అన్నారు. టిడిపి నేతలు సత్రం రామకృష్ణుడు, కార్పొరేటర్ల పరమేష్, నేతలు నాగరాజుయాదవ్, సంజీవలక్ష్మి, జూటూరు రవి,ముంతాజ్, రాజ్యలక్ష్మి, తిరుపాల్ బాబు,బలు విక్రమ్‌సింగ్, ఈశ్వర్, దాస్, సురేష్, చంద్రకళ బాయ్, మోతిలాల్ పాల్గొన్నారు.



## ● పెరిగిన రసాయన ఎరువుల వాడకం
## ● సహజత్వాన్ని కోల్పోతున్న నేలలు
## ● అవగాహన లేమితో నష్టపోతున్న రైతులు
## ● పట్టించుకోని వ్యవసాయధికారులు

**కొలిమిగుండ్ల, ప్రభాతవార్త :**



గేదలపేడ .. మేకల ఎరువు .. నల్లమట్టి .. కుళ్లిన మొక్కలు ఇలాంటి సేంద్రియ ఎరువులే ఒకప్పుడు పంటల సాగులో అత్యంత ప్రధానమైనవి. రసాయనిక ఎరువుల వాడకం పట్ల అవగాహనే వుండేదికాదు. దీంతో రైతుల భూముల్లో సేంద్రియ కర్బనం వుత్పత్తి ఎక్కువగా వుండేది. కార్బన్-నత్రజని 1:4 శాతంతో సమతుల్యతగా ఉండేది. జీవసంబంధమైన వానపాము, సాలెపురుగు, అరిద్రపురుగు, గొల్లభామ, కందిరీగ, తూనిగ, సీతాకొకచిలుక, రైజోబియం బాక్టీరియా తదితర అనేక జీవులు భూమిలో భూసారాన్ని వృద్ది చేయడంతో పాటు మొక్కలపై వుండి చీడపీడల బారినుండి పంటల సంరక్షణకు తోడ్పాటునందించేవి. అధిక పోషక విలువలుతో పంటలు సైతం అధిక దిగుబడి వచ్చేది. పండిన అహారధాన్యాలు సైతం స్వచ్ఛమైనవిగా వుండి ప్రజలు అరోగ్యవంతులుగా జీవించేవారు. కానీ నేడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది.

● వివరాలు 2లో

## అంధకారంలో.. రైతుభరోసా కేంద్రం..!

**- రైతుభరోసా కేంద్రానికి విద్యుత్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న సిబ్బంది**

**హాలహర్వి,ఏప్రిల్ 11,ప్రభాతవార్త** రైతులకు సకాలంలో వ్యవసాయ సేవలు, సలహాలు, సూచనలు అందించాలనే లక్ష్యంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం రూ.లక్షలు ఖర్చుచేసి ప్రతి గ్రామంలో రైతుభరోసా కేంద్రాలను ఏర్పాటు చేసింది. అయితే రైతుభరోసా కేంద్రాల్లో విద్యుత్,తాగునీటి సౌకర్యం,తదితర సౌకర్యాలు లేకపోవడంతో సిబ్బంది అవస్థలు పడుతున్నారు. సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. వివరాల్లోకి వెళితే మండలంలోని విరుపాపురం రైతుభరోసా కేంద్రం గత 6నెలల క్రితం రూ.30 లక్షలతో నిర్మించారు. అయితే రైతుభరోసా కేంద్రానికి విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో సిబ్బంది అవస్థలు పడుతున్నారు. గ్రామాల్లో రైతులు పంటనమోదు కార్యక్రమం,ఇన్‌పుట్ సబ్సీడీ తదితర వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు

2లో





## పూచీ "కత్తి"..!



పూచీకత్తు కోసం వేతనాలు నిలిపివేత..

**ఎక్సైజ్ శాఖ**

- ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులతో 3లక్షల పూచీకత్తుకు డిమాండ్
- ఇప్పటికే నోటీసులు జారీ చేసిన అబ్కారీ అధికారులు
- థర్డ్‌ఐ ఏజెన్సీ మార్పుతో కొత్త విధానం
- ఆందోళనలో మద్యం షాపుల ఉద్యోగులు
- అస్మదీయుల కోసమేనన్న అనుమానాలు

**చిత్ర చిత్ర నిబంధనలతో ఉద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం తాజాగా మద్యం షాపుల ఉద్యోగులపై పడింది. చాలీచాలని జీతాలతో మద్యం షాపుల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల పీకలపై పూచీ కత్తులను వేలాడదీసింది. దీంతో ఉద్యోగులు అల్లాడిపోతున్నారు. అబ్కారి అధికారులు ఇప్పటికే ఉద్యోగులకు నోటీసులు జారీ చేయడంతో వారంతా షూరిటీల వేటలో పడ్డారు.**

**ఎమ్మిగనూరు ,ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు నియోజక వర్గంలో 12 ప్రభుత్వ మద్యం దుకాణాలు ఉన్నాయి. వీటిలో దాదాపు 50మందికి పైగా సూపర్‌వైజర్లు, సేల్స్‌మెన్లుగా పనిచేస్తున్నారు. ఇకపై వీరు ఈ ఉద్యోగాల్లో కొనసాగాలంటే ఒక్కొక్కరు రూ.3లక్షలకు ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగుల పూచీకత్తులు సమరించాల్సిందే. ఆమేరకు ఎక్సైజ్ శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే ఉద్యోగులకు నోటీసులు అందాయి. దీంతో ఉద్యోగుల్లో ఆందోళన నెలకొంది. తక్కువ వేతనం తీసుకునే తమకు పూచీకత్తు ఇచ్చేందుకు ఎవరు ముందుకొస్తారంటూ వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**– ఏజెన్సీ మారినప్పుడల్లా ఇదే సమస్య.!**

ప్రభుత్వ మద్య షాపుల్లో విక్రయాలు ఎక్సైజ్ శాఖ పరిధిలోనే అయినప్పటికి ఉద్యోగుల భాద్యతను మాత్రం ప్రభుత్వం ప్రైవేటు ఏజెన్సీలకు అప్పజెప్పింది. దీంతో ఆ ఏజెన్సీలు ఉద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయి. ఇంతకు ముందటి రెడ్డి ఎంటర్ ప్రైజెస్ ఉద్యోగులకు చుక్కలు చూపించింది. సకాలంలో వేతనాలు ఇవ్వకుండా ఉద్యోగులను వేధించినట్లు సమాచారం.

● వివరాలు 2లో

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

- బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి జిల్లా కలెక్టర్ డా.జి.సృజన
- నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్, నాయకులు





**కర్నూలు, ఏప్రిల్, 11 ప్రభాతవార్త :** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, సమాజ సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిబా పూలే అని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన కొనియాడారు. మంగళవారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కర్నూలు నగరంలోని బిర్లా గేట్ వద్ద మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, కర్నూలు ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి,కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, కర్నూలు నగర మేయర్ బి.వై.రామయ్య, డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక,బిసి సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, తదితరులు పూలమాలవేసి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అంతకుముందు శరీన్ నగర్ లో బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిబా పూలే జయంతి మహోత్సవం పురస్కరించుకొని మహాత్మ జ్యోతిబా పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వర్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ సుభాష్ చంద్రబోస్, నగర డిప్యూటీ కమిషనర్ రమాదేవి,బీసీ వెల్ఫేర్ ఈడి ఏ నాగేశ్వరరావు, వార్డు కార్పొరేటర్, ఆర్డీఓ హరిప్రసాద్, బీసీ ప్రజాసంఘాల నాయకులు, తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.జి.సృజన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే అన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే అందరికీ ఆదర్శప్రాయం అని, ప్రభుత్వ ఆధ్వర్యంలో మహానుభావులు జ్యోతిబాపూలేను స్మరించుకుంటూన్నామన్నారు. బడుగు బలహీన వర్గాల వారు ఎలా నడుచుకోవాలని దిశ నిర్దేశం చేసిన మహానుభావులు పూలే అన్నారు. సమాజంలో కుల, మత విభేదాలు లేకుండా లింగ విభేదాలు లేకుండా మనిషిని మనిషి ఏ విధంగా గౌరవించాలి అనేది విద్యతోనే సాధ్యమవుతుందని అనే సమాచారాన్ని మనకు అందించారన్నారు. అందుకొరకే అలాంటి మహానుభావులు జయంతిని ఈరోజు జరుపుకుంటున్నామన్నారు. ఆనాడు వారు విద్యకు ప్రాముఖ్యత ఇచ్చారు.



2లో

## సి.యం.సారు మా నమ్మకం నువ్వే

**నందికొట్కూరు,ఏప్రిల్ 11,ప్రభాతవార్త:** సి.యం.సారే మా నమ్మకం మేము నీవెంటే నడుస్తాం అంటు జగనన్నే మా భవిషత్తు- మా నమ్మకం నువ్వే జగనన్న అంటు మహిళలు నియోజకవర్గం ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ వెంట నడిచారు. మంగళవారం పట్టణంలోని 10వ సచివాలయ పరిధిలోని 4, 25 వార్డులలో జరిగిన జగనన్నే మా భవిషత్తు కార్యక్రమానికి హాజరయిన ఎమ్మెల్యేకు మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్ల రబ్బాని, కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్, మహిళలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ముందుగా ఎమ్మెల్యే మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి పురష్కారించుకొని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతు సంక్షేమ పథకాలు పార్టీలకు, కులమతాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి అంధించాము మీరు సంతృప్తి చెందారా, ఇంకా ప్రభత్వం చేయాల్సిన వాటిపై మీ సలహాలు సూచనలు ఇవ్వండి వారిని ప్రశ్నంచగా వారు సంతృప్తిని వ్యక్తం చేస్తూ మాకు జగనన్న పాలనపై నమ్మకం ఉందని ఎమ్మెల్యేకు తెలిపారు. ఇంటి యజమాని అనుమతితో జగనన్న స్టిక్కర్లను ఎమ్మెల్యే స్వయంగా ఇంటి ముందర అతికించారు, ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ సగినేల ఉశేనయ్య, కౌన్సిలర్ దేశెట్టి సుమలత, ధర్మారెడ్డి, జిల్లా ఎస్సీ విజిలెన్స్ మానటిరింగ్ కమిటీ సభ్యులు దిలీప్‌రాజ్, పట్టణ మహిళా కార్యదర్శి డా.వనజ, వైకాపా నాయకులు దేశెట్టి శ్రీనువాసులు, రిటైర్డ్ ఎస్సై జాన్, తమ్మడపల్లి విక్టర్‌బాబు, పట్టణ సి.ఐ. విజయబాస్కర్, ఎస్సై ఎన్.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.







## సంప్రదాయబద్ధంగా.. భ్రమరాంబాదేవికి కుంభోత్సవం..!

**శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల్11,ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో శ్రీభ్రమరాంబాదేవి అమ్మవారికి సంప్రదాయబద్దంగా వార్షిక కుంభోత్సవం నిర్వహించడం జరిగిందని శ్రీశైలందేవస్థానం కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న తెలిపారు.ప్రతి సంవత్సరం చైత్రమాసంలో పౌర్ణమి తరువాత వచ్చే మంగళ లేదా శుక్రవారలలో(ఏదిముందుగా వస్తే ఆరోజు)ఈ విశేష ఉత్సవం నిర్వహించడం స oప్రదాయం అన్నారు.ఈ సంవత్సరం మంగళవారం ముందుగా రావడం ఈ రోజు కుంభోత్సవం నిర్వహించడం జరిగిందన్నారు.ఈ ఉత్సవంలో గుమ్మడికాయలు, కొబ్బరికాయలు,నిమ్మకాయలు,అన్నపురాశి మొదలైనవి అమ్మవారికి సాత్వికబలిగా సమర్పిచడం సంప్రదాయం అని తెలిపారు.ఈ ఉదయం జరిగిన కార్యక్రమంలో కార్య నిర్వహణాదికారి ఎస్.లవన్న,ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీమతం వీరూపాక్షయ్యస్వామి,మేరాజోత్ హనుమంతు నాయక్, తన్నీరు దర్మరాజు తదితర సభ్యులు పాల్గొన్నారు.ఈ ఉత్సవంలో దాదాపు నాలుగు వేల గుమ్మడికాయలు, రెండువేలకు పైగా కొబ్బరికాయలు,సుమారు లక్షకు పైగా నిమ్మకాయలు మరియు వండిన అన్నం(కుంభం)అమ్మవారికి సాత్త్వికబలిగా సమర్పించడం జరిగిందన్నారు.ఈ ఉత్సవంలో అదిక పరిమాణంలో పసుపు,కుంకుమలను అమ్మవారికి సమరి ్పంచారు.ఈ పసుపు,కుంకుమల సమర్పణకే శాంతి ప్రక్రియ అని పేరు.అదే విదంగా స్థానిక వ్యాపార సంఘం వారు అమ్మవారికి సాతి ్త్వక బలిగా సమరి ్పంచడ ం జరిగిందిన్నారు.ఈ ఉత్సవానికి పలువురు సాత్త్వికబలిగాను భక్తులు నిమ్మకాయలు,గుమ ్మడికాయులు,కొబ్బరికాయలు విరాళంగా సమర్పిండం జరిగినట్లు వివరించారు.కాగా కుంభోత్సవం పురస్కరించుకోని ఈ రోజు ఉదయం ప్రాత:కాలపూజల అనంతరం శ్రీఅమ్మవారికి ఆలయ అర్చకులు నవావరణపూజ,త్రిశతి,ఖడ్గమాల,అష్టోత్తర శతనామ కుంకుమ పూజలను జపపారాయణలను నిర్వహించినట్లు చెప్పారు.కాగా ఆచారాన్ని అనుసరించి ఈ పూజలన్ని అమ్మవారికి ఏకాంతంగా జరిపించబడినట్లు తెలిపారు. తరువాత అమ్మవారి ఆలయంలో రజకుని చేత ప్రత్యేక ముగ్గు వేయించబడి శ్రీ చక్రం వద్ద విశేషపూజలను చేయబడినట్లు పేర్కన్నారు.ఈ మొదటి విడత సాత్త్వికబలి సమర్పణకు

2లో

## లెక్క తేల్చండి.. లేదంటే మాన్యం గుత్తలు చెల్లించం..!

- గాలి గోపురం నిర్మాణంలో జాప్యం ఎందుకు..?
- తిరునాలకు గాలిగోపురం నిర్మాణం పూర్తి కానట్టేనా..!



**మిడుతూరు, ఏప్రిల్11, ప్రభాతవార్త ;** ఆపద మొక్కలవాడు ఏడుకొండలస్వామి కరుణించినా.. ఎండోమెంట్ అధికారులు సీత కన్ను వేయడంతో నిధులు ఉన్నా గాలిగోపురం నిర్మాణంలో తీవ్ర జాప్యం జరుగుతుంది. దీనికి కారణం ఎవరు? యేడాదికొకసారి మాన్యం గుత్త డబ్బులు తీసుకెళ్లే వారికి దేవాలయ అభివృద్ధిపై బాధ్యత ఉండదా? మూడు సంవత్సరాలుగా లెక్కలు తేల్చాలని, లేదంటే మాన్యం గుత్తలు చెల్లించమని రైతులు అంటున్నారు. మండలకేంద్రమైన మిడుతూరులో వెలిసిన చారిత్రాత్మక దేవాలయమైన శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి దేవాలయానికి దాదాపు 117 ఎకరాల మాన్యం ఉంది. దీనిని ఎనిమిదవ తిరుమలగా పిలవబడుతున్న మొదటి నుంచి ఈ దేవాలయానికి గాలిగోపురం నిర్మాణం లేదు. కాగా గ్రామపెద్దలు, ప్రజలు చేయిచేయి కలిపి ఏకమై గ్రామంలో విరాళాలు సేకరించి దాదాపు రూ.38 లక్షలు తిరుమల తిరుపతి దేవస్థానానికి అనుసంధానమైన శ్రీవాణి ట్రస్టుకు చెల్లించగా ఆ ట్రస్టు కోటి 52 లక్షలు గాలిగోపురం నిర్మాణానికి మంజూరు చేసింది. ఈ నిధులు విడతలవారీగా పని జరుగుతున్నా నిర్మాణాల మేరకు ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ అకౌంట్‌కు జమ చేస్తారు. అక్కడ నుంచి స్థానిక దేవాలయ అభివృద్ధి కమిటీ అకౌంట్‌కు నిధులు విడుదలఅవుతాయి. ఇప్పటివరకు గాలిగోపురం నిర్మాణం కోసం మొదటి విడతగా రూ.30 లక్షలు, ఇటీవల రెండో విడత రూ.30 లక్షలు నిధులు శ్రీవాణి ట్రస్టు నుంచి కమిషనర్ అకౌంట్‌కు జమ అయ్యాయి. అయితే కమిషనర్ అకౌంట్ నుంచి దేవాలయ అభివృద్ధి కమిటీకి నిధులు జమ కావడంలో తీవ్ర జాప్యం జరుగుతుందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కారణం ఏమిటీ, మంజూరైన నిధులను నిర్మాణాలకు ఉపయోగించడంలో నిర్లక్ష్యం ఎందుకని పలువురు అంటున్నారు. ముఖ్యంగా ఎండోమెంట్‌కు సంబంధించిన ఈవోకు, సభతికి, సంబంధిత డీఈకి బాధ్యతలు లేదా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. కేవలం గ్రామపెద్దలకు ప్రజలకే నా దేవాలయాభివృద్ధికి బాధ్యత సంబంధిత అధికారులకు బాధ్యత ఎందుకు లేదని వారు ప్రశ్నిస్తున్నారు. పెట్టేవాడు మనవాడైనా వడ్డించేవాడి నిర్లక్ష్యం వల్ల పనులు వేగవంతంగా జరగడంలేదని అంటున్నారు. ఈ యేడాది తిరుణాల కల్లా పూర్తి కావాల్సిన గాలిగోపురం నిర్మాణం వచ్చే యేడాది తిరుణాల కల్లా పూర్తవుతుందా అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇక ఈ యేడాది తిరునాలకు గాలిగోపురం నిర్మాణం పూర్తయ్యే అవకాశలు లేనట్లే... గాలిగోపురం నిర్మాణం పనులు నత్తనడక నడుస్తున్నా సంబంధిత అధికారులు వేగవంతంగా జరిగే విధంగా బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు అంటున్నారు. ఇది ఇలా ఉండగా ప్రతియేడాది ఎండోమెంట్ అధికారులు దేవుని మాన్యం గుత్తలు రైతుల నుంచి వసూలు చేస్తున్నరే గానీ దేవాలయ అభివృద్ధికి సహకరించడం లేదని రైతులు అంటున్నారు. ముఖ్యంగా మూడు సంవత్సరాల నుంచి దేవుని మాన్యానికి సంబంధించిన గుత్తల లెక్కలు తేల్చాలని, లేదంటే మాన్యం గుత్తలకు సంబంధించిన డబ్బులు చెల్లించమని రైతులు పరమేష్, శంకర్‌లు డిమాండ్ చేస్తున్నారు. దేవాలయ డబ్బులు తీసుకొని వెళ్లే ఎండోమంట్ అధికారులకు దేవాలయ అభివృద్ధికి సహకరించే బాధ్యత లేదా అని రైతులు ప్రశ్నిస్తున్నారు. పూర్తి స్థాయిలో దేవాలయ అధికారిగా ఎండోమెంట్ అధికారులు బాధ్యతలు చేపట్టి దేవాలయ అభివృద్ధికి బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందని, మాన్యం లెక్కలు తేల్చకపోతే గుత్తల డబ్బు చెల్లించమని రైతులు ఖరాఖండీగా తేల్చి చెబుతున్నారు.

# " జీవంలేని .. సాగు "

**(మొదటి పేజీ తరువాయి ) :** 20వ శతాబ్దంలో వచ్చిన హరిత విప్లవం ప్రభావం వల్ల పెరుగుతున్న జనాభాకనుగుణంగా అహార పంటల దిగుబడి పెంచాల్సిన పరిస్థితి ఏర్పడింది. అధిక దిగుబడి లక్ష్యంగా రసాయనిక ఎరువుల ప్రాధాన్యం పెరిగింది. దీంతో సేంద్రి య ఎరువుల వాడకం పూర్తిగా తగ్గిపోయింది. మోతాదుకు మించి రసాయనిక ఎరువుల వాడకం పెరగడంతో భూమిలో సేంద్రియ కర్బనం తగ్గిపోయింది. దీంతో నేల ఉత్పాదకతను కోల్పోయి భూసారం లేక పంటలకు చీడపీడల తాకిడి ఎక్కువవుతోంది. ఫలసాయంలో ఎరువుల అవశేషాలుండడం వాతావరణ కాలుష్యం, మనుష్యుల ఆరోగ్యం దెబ్బతినడం వంటి దుష్ప్రభావాలు నిత్యం మనకళ్ల ముందు చోటుచేసుకుంటున్నాయి. దీంతో రైతులు నాణ్యమైన పంటలను పండించడంలో విఫలమవుతున్నారు. పలితంగా దేశంలో ఏంతో ప్రాధాన్యత కలిగిన వ్యవసాయం నేడు గాడితప్పుతోంది. రైతన్నలకు అవగాహన కల్పించి నష్టనివారణ చర్యలు చేపట్టాల్సిన అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయానికి అధిక ప్రాధాన్యతనిస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతుంటే కిందిస్థాయి అధికారులు మాత్రం క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించడంలేదని పలువురు విమర్శిస్తున్నారు. దీంతో భవిష్యత్తులో వ్యవసాయమే ప్రశ్నార్థకంగా మారనుందని వ్యవసాయ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు.

**సేంద్రియసాగుపై ఏదీ అవగాహన:** పంటపొలాల్లో సేంద్రయ ఎరువుల వాడకంతో పెట్టుబడి కర్చులు తగ్గించాలని, ఎరువుల అవశేషాలు లేని నాణ్యమైన పంటలను పండించేలా రైతులను ప్రొత్సహించాలని ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోంది. పొలంబడి, రైతుచైతన్యయాత్రలు, అదర్శరైతుల వ్యవస్థ, అభ్యుదయక్షేత్రాలు, సాగుకు సమయాత్తం, ఐకెపి అధ్వర్యంలో సేంద్రియ ఎరువుల వాడక ం తదితర అవగాహన సదస్సులు చేపడుతోంది. కానీ అధికారులు మాత్రం వాటిని మొక్కుబడిగా చేపడుతూ అయిందనిపిస్తున్నారు. దీంతో ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలు ఏంతమాత్రం నెరవేరడంలేదు. జిల్లాలో 20శాతం రైతులు కుడా భూసార పరిక్షల అధారంగా పంటలు వేయడంలేదని అశాఖ అధికారులే అంతర్గతంగా ఒప్పుకొనే పరిస్థితి. కొంతమంది రైతులు అరకొరగా మాత్రమే పశువులపేడ, నల్లమట్టి లాంటి సేంద్రియ ఎరువులు వాడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని రైతులకు సే ంద్రియ ఎరువులపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనావుంది.

**రసాయనంతో నష్టాలు:** అతిగా రసాయనిక ఎరువులు వాడడంవల్ల కాలక్రమేణా మేలుచేసే సూక్ష్మజీవులు అంతరించి పోతున్నాయి. తద్వారా దుష్పలితాలు కలుగుతున్నాయి. పంటలకు చీడపీడలు వ్యాపించి పండే పంటలు సైతం కలుషితంగా మారుతాయి. రైతులు సేంద్రియ ఎరువుల వాడకం తగ్గించి, రసాయనిక ఎరువుల వాడకం ఇదే మోతాదులో పెంచుకుంటూ పోతే మరో 15సంవత్సరాల అనంతరం భూములు వ్యవసాయానికి పనికి రాకుండా పోయో ప్రమాదం వుందని శ్సవేత్తలు పెర్కొంటున్నారు.

**సేంద్రియ ఎరువులతో లాభాలు:** నేలలు సహజత్వాన్ని కోల్పోకుండా వుంటాయి. నేల ఉత్పాదకతకు కావలసిన అనుకూల లక్షణాలు పెరుగుతాయి. మొక్కకు కావాల్సిన పోషకాలు పుష్కలంగా లభ్యమవుతాయి. పోషకాల సమతుల్యత దెబ్బతినకుండా వుంటుంది. పలురకాల ఎంజైములు, హార్మోన్లు, అమైనోఆమ్లాలు తయారై మొక్క చురుకుగా పెరగడానికి తోడ్పడతాయి.

## అంధకారంలో.. రైతుభరోసా కేంద్రం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** చేసుకోవాలి అయితే రైతుభరోసా కేంద్రంలో విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో కంప్యూటర్లు పనిచేయడం లేదని సిబ్బంది వాపోతున్నారు. దీంతో రైతులు మండల కేంద్రమైన హాలహర్వి వ్యవసాయ కార్యాలయానికి వచ్చి పంట నమోదు,ఇన్‌పుట్ సబ్సీడీ,ఈకెవైసి తదితర పనులు చేసుకుంటున్నారు. రైతుభరోసా కేంద్రంలో విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో రైతులకు ఎలాంటి సేవలు అందించలేకపోతున్నామని అగ్రికల్చర్ అసిస్టెంట్ వాపోతున్నారు. రైతుభరోసా కేంద్రాన్ని విద్యుత్ సౌకర్యం కల్పించాలని పలుమార్లు పంచాయతీ అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని వ్యవసాయాధికారి వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆర్‌బికె కేంద్రానికి విద్యుత్ సౌకర్యం కల్పించాలని రైతులు, వ్యవసాయాధికారులు కోరుతున్నారు.

## పూచీ"కత్తి".!

**(మొదటి పేజీ తరువాయి ) :** దాదాపు ఏడెనిమిది నెలలపాటు పీఎఫ్ చెల్లింపులు చేయకుండా ఆపేసిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉద్యోగుల నుంచి తీవ్రమైన ఒత్తిడి రావడంతో తప్పనిసరి పరిస్థితిలో పీఎఫ్ బకాయిలు చెల్లించినట్లు సమాచారం.ఇప్పుడు కొత్తగా ఉద్యోగుల భాద్యత చేపట్టిన థర్డ్‌ఐ ఏజెన్సీ ఉద్యోగులపై మూడో కన్ను తెరిచింది. ఉద్యోగుల ఉపాధికే ఎసరు పెట్టింది. ప్రతి ఉద్యోగి రూ.3లక్షల పూచీకత్తు పెడితేనే ఉద్యోగంలో ఉంటాడని తేల్చి చెప్పింది. దీంతో ఉద్యోగుల్లో కలవరం మొదలైయింది. తమ కుటుంబాల్లోనో, బంధువుల్లోనో ప్రభుత్వ ఉద్యోగులు ఉంటే తమకు ఈ ఖర్మ ఉండేది కాదని తమ భాదను వెల్లబుచ్చుతున్నారు. మరి కొందరు ప్రభుత్వ మద్యం దుకాణంలో ఉద్యోగం కోసం కొంతమంది అధికార పార్టీకి చెందిన చోటా నాయకులకు లెటర్ ప్యాడ్ కోసం ఇచ్చిన వేలాధి రూపాయలు గోడకు వేసిన సున్నం మాదిరిగా తయారైయిందని చర్చించుకుంటున్నారు. ఇదంతా అధికార పార్టీ అనుచరగణానికి లబ్ది చేకూర్చడానికేనని సూపర్‌వైజర్లు, సేల్స్ మెన్లు చర్చించుకుంటున్నారు. గత ఏడాదిన్నర కాలంగా మద్యం దుకాణాల్లో పని చేసే సూపర్‌వైజర్లు, సేల్స్ మెన్లపై అధికార పార్టీ చోటా నేతల ఒత్తిడి తీవ్రంగా ఉన్నట్లు సమాచారం. ఉద్యోగాల్లోంచి వెళ్లిపోవాలని నయానా, భయానా ఉద్యోగులపై ఒత్తిడి తీసుకురావడంతో కొంతమంది స్వచ్ఛందంగా ఉద్యోగాలకు రాజీనామా చేసి వదిలేసినట్లు సమాచారం. మిగిలిన వారిని కూడా సాగనంపడానికి ప్రభుత్వం ఈ కొత్త ఎత్తుగడతో ముందుకు వచ్చిందని ఉద్యోగులు భావిస్తున్నారు. షూరిటీలు తేలేదన్న కారణంతో తమను ఇంటికి పంపేందుకే ప్రభుత్వం ఈ విదానం తెచ్చిందని వారు భావిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పనిచేసే ఉద్యోగులకు పూచీకత్తులను ఎత్తివేయాలని గతంలో మాదిరిగానే ఉద్యోగులను కొనసాగించాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## ఉపాధి పనులు తనిఖీ

**దేవనకొండ,ఏప్రిల్ 11,ప్రభాతవార్త :** మండల పరిధిలోని కరివేముల,ప్యాలకుర్తి గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను డ్వామా పిడి అమర్‌నాథ్‌రెడ్డి మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధి కూలీలతో మాట్లాడుతూ జాబ్‌కార్డు కలిగిన ప్రతిఒక్కరు వందరోజుల పనిదినాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున కూలీలు ఉదయం 6గంటలకే పనికి వెళ్లాలని సూచించారు. ఉపాధి హామీ పథకం కింద ఉన్న మునగ,మల్లె,గులాబీ,పండ్ల తోటలు సాగు చేసుకునేందుకు ఆసక్తి ఉన్న రైతులు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపిడి పద్మావతి,ఏపిఓ కృష్ణమూర్తి,ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**(మొదటి పేజీ తరువాయి ) :** ఈరోజు మన ప్రభుత్వం విద్యకు ప్రాముఖ్యతను ఇస్తుంది అని అన్నారు. ప్రభుత్వం ప్రతి విద్యార్థికి మెరుగైన విద్యను అందించుచున్నది అన్నారు. సమాజంలో బాల్య వివాహాలకు స్వస్తి చెప్పాలని బాల్య వివాహల వల్ల కలిగే నష్టాలను సమాజానికి తెలియజేయలన్నారు.ఎంపీ డాక్టర్ సంజీవ్‌కుమార్ మాట్లాడుతూ సమసమాజ నిర్మాణానికి పాటుపడిన మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే అని అన్నారు.నపేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి జ్యోతిబా పూలే అహర్నిశలు కృషి చేశారన్నారు. మహిళా విద్యకు ప్రాధాన్య మిస్తూ వారి కోసం ప్రత్యేకంగా పాఠశాలలు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. అంటరానితనం, కుల వివక్ష విభేదించి తన జీవితాన్ని వెనుకబడిన వర్గాల అభివృద్ధికి అంకితం చేశారన్నారు. ఆయన చూపిన బాటలో అందరూ నడవాల్సిన అవసరం ఉందన్నారు. కుల, మత, వర్గ, వర్ణంతో సంబంధం లేకుండా అందరూ సమానమేనని చాటిచెప్పారన్నారు. పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా పూలే అందరికీ ఆదర్శప్రాయుడు అని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. సామాన్య జీవితంతో అసాధారణంగా కృషి చేసిన మహాత్మ జ్యోతిబా పూలే వెనుకబడిన వర్గాల ఆశాజ్యోతి అన్నారు. సమాన హక్కుల కొరకు, అట్టడుగు జాతుల విద్యాభివృద్ధి కోసం సమాజంలో విప్లవాత్మక మార్పులు తీసు కొనివచ్చారన్నారు. ఆడపిల్లలకు చదువు అవసరం అని ఆనాడే పాఠశాలలను నెలకొల్పిన మహనీయులు జ్యోతిబాపూలే అన్నారు. నగర మేయర్ బివై.రామయ్య మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహనీయులు దీనజన బాంధవుడు, సమసమాజ స్థాపనలో భావితరాలకు నిత్య స్పూర్తి ప్రదాత మహాత్మ జ్యోతిరావు పూలే అనిఅన్నారు.197 సంవత్సరాల తర్వాత కూడా జ్యోతిబా పూలే జయంతి జరుపుకుంటున్నాం అంటే ఎంతటి గొప్ప మహా వ్యక్తి, ఎంత మంచి పని చేసి ఉంటే ఆయనను ఈ రోజు మనం స్మరించుకుంటామని ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆ విధంగా అడుగులు వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్ లు, డివిఎంసి మెంబర్లు, మాజీఎంపీ బుట్టా రేణుక, వివిధ సంఘాల బీసీ ప్రజా సంఘాల నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ నాయకులు సత్యనారాయణమ్మ, గడ్డం రామకృష్ణ, నక్కల మిట్ట శ్రీనివాసులు, శేషఫణి, నగేష్, నాగేశ్వర యాదవ్, ఎం శ్రీనివాసులు, వివి రమణమూర్తి, లక్ష్మీ కాంతయ్య, ధనుంజయ ఆచారి, అడ్వకేట్ మురళి, గురుశేఖర్, బాల సంజన్న, కె.శివరాం, పట్నం రాజేశ్వరి, రామకృష్ణ శకుంతల, మోహన్, హేమంత్ గౌడ్, ఈశ్వరయ్య, హుస్సేన్, రాజు, రమణ, సోమేష్, తిరుపాల్, బాబు, రాంబాబు, ఆనంద్, కృష్ణాజీరావు, మద్దిలేటి, రేవతి కోటేశ్వరయ్య తదితరులు పాల్గొని మహాత్మ జ్యోతిరావు బాపులే గురించి కొనియాడారు.

## సంప్రదాయబద్ధంగా.. కుంభోత్సవం..!

**(మొదటి పేజీ తరువాయి ) :**హరిహరరాయగోపుర ద్వారం వద్ద గల మహిషాసురమర్దిని అమ్మవారికి(కోటమ్మవారికి) ప్రత్యేక పూజాదికాలను జరిపించి సాత్వికబలిగా కొబ్బరి కాయలు సమర్పించబడయన్నారు.ఈ ఉత్సవాలలో బాగంగానే సాయంకాలం శ్రీ మల్లికార్జునస్వామివారికి ప్రధోషకాలపూజల అనంతరం అన్నాభిషేకం జరిపించబడిందన్నారు. స్వామివార్ల పూజల అనంతరం అమ్మవారి ఆలయానికి ఎదురుగా సింహ మండపం వద్ద వండిన అన్నకుంభరాశిగా వేయబడిందన్నారు.తరువాత సంప్రదాయాన్ని అనుసరించి స్త్రీ వేషంలో ఉన్న పురుషుడు అమ్మవారికి కుంభహరతిని సమర్పించడంతో ఉత్సవంలోని ప్రధాఘట్టం ప్రారంభమయిందని చెప్పారు.రెండో విడత సాత్వికబలిని సమర్పించడం జరిగిందన్నారు.చివరగా అమ్మవారికి ప్రత్యేక పూజలను చేసి పిండివంటలతో మహనివేదన చేయబడిందని తెలిపారు. ఈ ఉత్సవంలో భాగంగానే గ్రామదేవత అంకాళమ్మకు కూడా ఈ ఉదయం ప్రత్యేక పూజాదికాలు నిర్వహించబడ్డాయన్నారు.

## ప్రచార యాత్రలను విజయవంతం చేయాలి

**ఆస్పరి,ఏప్రిల్ 11,ప్రభాతవార్త :** ఈ నెల 14 నుండి 30వ తేదీ వరకు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాజకీయ ప్రచార యాత్రలను విజయవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏఐటియుసి,సిపిఐ,సిపిఎం,విద్యార్థి,యువజన, ప్రజా సంఘాల నాయకులు రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నిరంకుశ,ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిపిఐ,సిపిఎం జాతీయ సమితి పిలుపు మేరకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి రోజున ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి ప్రారంభ సభను భారీ ఎత్తున నిర్వహించి మండలంలోని 33గ్రామాల్లో రాజకీయ ప్రచార యాత్ర కార్యక్రమాలు 30వరకు సభలు,బహిరంగ సభలు ఉమ్మడిగా చేపడుతున్నట్లు తెలిపారు. సిపిఎం,సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాజకీయ ప్రచార యాత్రలను విజయవంతం చేయాలని నాయకులు,కార్యకర్తలు,సానుభూతి పరులను కోరారు. ఈ కార్యక్రమంలో వామపక్ష నాయకులు కృష్ణమూర్తి, అంజనయ్య, సుంకన్న, ఉరుకుందప్ప, బ్రహ్మయ్య, బడేసాబ్, రంగన్న, రామాంజనేయ, ఉరుకుందప్ప, వీరన్న,గురుస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే ఒక గొప్ప సంఘ సంస్కర్త

**- వెంకాయపల్లె ఎల్లమ్మ దేవస్థాన చైర్మన్ బేతం కృష్ణుడు**

**కర్నూలు రూరల్,ఏప్రిల్ 11,ప్రభాతవార్త :**



బడుగు,బలహీన వర్గాల అభివృద్ధికి పాటుపడిన దీనజన బాంధవుడు,సమసమాజ స్థాపనలో బావితరాలకు స్పూర్తి ప్రధాన మహాత్మ జ్యోతిరావు పూలే అని వెంకాయపల్లె ఎల్లమ్మ దేవస్థాన చైర్మన్ బేతం కృష్ణుడు అన్నారు. జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా కర్నూలు నగరంలోని బిర్లాగేట్ సమీపాన వివిధ కుల సంఘాలు,బిసి నేతలతో కలిసి బేతం కృష్ణుడు జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆయన మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే ఒక గొప్ప సంఘ సంస్కర్త,ఆర్థిక అసమానతలు,కులమత బేధాలు నిరంతరం అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన గొప్ప వ్యక్తి అని అన్నారు. సమాజంలో లింగభేధాలు లేకుండ స్త్రీలు,పురుషులు అందరు సమానమేనని స్త్రీలకు విద్య ఎంతో ముఖ్యమని దళిత వాడల్లో అట్టడుగు వర్గాల అభివృద్ధికి పాటుపడిన మహోన్నత వ్యక్తి అని ఆయన అన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

**ఆదోని రూరల్,ఏప్రిల్ 11,ప్రభాతవార్త :**

మహాత్మ జ్యోతిరావు పూలే 195వ జయంతి వేడుకలు మంగళవారం పట్టణంలోని బిసి సంక్షేమ సంఘం కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు బి నీలకంఠప్ప,కార్యదర్శి మల్లేశ్వరరావు,ఉపాధ్యక్షులు ఎండి బసవరాజులు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే మహారాష్ట్రలోని సతారా జిల్లాలో ఏప్రిల్ 11,1827లో జన్మించారన్నారు. సామాజిక తత్వ వేత్త,ఉద్యమకారుడు, అంటరానితనం,కుల వ్యవస్థ,మహిళా సాధికారిత అనేక ఉద్యమాలు చేపట్టి సమాజాన్ని చైతన్య పరిచారన్నారు. జ్యోతిరావు పూలే జయంతిని ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించాలన్నారు. అలాగే బిసిలకు చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రసాలే గోవిందరావు, సాయినాథ్, ఆంజనేయులు,ఈరన్న,కుమార్‌స్వామి,మద్దిలేటి,రత్నయ్య, నారాయణప్ప,రాము తదితరులు పాల్గొన్నారు.

## మహత్మ జ్యోతిరావు పూలే కు ఘన నివాలి

**ఆత్మకూరు ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** ఆత్మకూరు పట్టణం లో ని వైయస్ఆర్ పార్టి కార్యలయంనందు సమాజంలోని కులపరమైన వివక్షను, అన్యాయాలను రూపుమాపడానికి తన జీవితాన్ని ధారపోసిన మహత్మ జ్యోతి బాపూలే గారి 196 వ జయంతి సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ఆదేశాలతో ఆత్మకూరు పట్టణం లో ని వైయస్ఆర్ పార్టి కార్యలయనందు పట్టణ ప్రసిడెంట్ సయ్యద్‌మీర్,మరియు చైర్‌పర్సన్ ఆసియా మరూఫ్ ఆద్వర్యంలో ఆత్మకూరు వైయస్ ఆర్‌సిపి మున్సిపల్ కౌన్సిలర్ లు ,ఎంపిటిసీలు సర్పంచులు ,కార్యకర్తలు నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాలర్పించారు.అనంతరం పార్టి ఆఫిస్ నుంచి ర్యాలీగా బయలుదేరి సంగమేశ్వరం సర్కిల్ నందు గల జ్యోతిరావుపూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాలు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వక్తులు మాట్లాడుతూ సామాజిక అసమానితల మీద పోరాటం చేసి,అణగారిన వర్గాల విద్యాబివృద్ది కోసం కృషిచేసినగొప్ప సంస్కర్త, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,నవయుగ వైతాలికుడని మరియు అక్షర ఉద్యమం చేపట్టి బహుజనుల జీవితాలలో జ్ఞానవెలుగులు నింపిన మహనుబావుడు మహత్మ జ్యోతీరావు పూలే అనికొనియాడుతూ ఆయనకు ఘనంగా నివాలు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టౌన్ అద్యక్షుడు సయ్యద్‌మీర్, చైర్‌పర్సన్ ఆసియా మరూఫ్, పువ్వాడి దివ్య భాస్కర్, విజయచౌదరి,బీసి సంఘం నాయకులు బాలస్వామి,డబ్బి వెంకటేశ్వర్లగౌడ్, హరిగౌడ్,మహిళలు, పార్టినాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా మాజీ జడ్‌పిటిసి జన్మదిన వేడుకలు

**మద్దికెర,ఏప్రిల్ 11,ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ మాజీ జడ్‌పిటిసి పురుషోత్తంచౌదరి 75వ జన్మదిన వేడుకలు మంగళవారం మండల కేంద్రంలోని శివజ్యోతి వృద్ధాశ్రమం నందు ఘనంగా నిర్వహించారు. ఆశ్రమంలో ఉన్న శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం వృద్దుల మధ్య కేక్‌కట్ చేసి వృద్దులకు వస్త్రాలు దానం చేసి పండ్లు,ఫలహారాలు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండలంలోని తెదేపా నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా పురుషోత్తంచౌదరి మాట్లాడుతూ వృద్ధాశ్రమంలో నా యొక్క జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు ధనుంజయుడు,ఈడిగ చంద్రశేఖర్‌గౌడ్,గడ్డం రామాంజనేయులు,పెరవలి రామాంజనేయులు,ఆనంద్, మండలంలోని వివిధ గ్రామాల నుండి తెదేపా నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

**హొళగుంద,ఏప్రిల్ 11,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలో ఉచిత మెడికల్,దంత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని సిద్దార్థ్ స్కూల్ కరస్పాండెంట్ సుజాత అన్నారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని పేద ప్రజల కోసం ఈ క్యాంపు నిర్వహించామన్నారు. ఈ క్యాంపుకు విశేష స్పందన లభించిందన్నారు. దాదాపు 300మందికి పైగా వైద్య పరీక్షలు చేయించుకున్నారన్నారు. డాక్టర్ కృష్ణప్రసాద్,జయశ్రీ,డెంటిస్ట్ స్పెషలిస్ట్ బి రఘుకుమార్,పూర్ణమిలు వైద్య పరీక్షలు చేశారన్నారు. అలాగే నేత్ర ఆప్టికల్స్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు,ప్రథమ చికిత్స చేయించారు. 300మందికి వైద్య పరీక్షలు చేయగా 60శాతం మాత్రలు,టానిక్,పేస్ట్‌లు తదితర మందులు అందించినట్లు తెలిపారు.

## ఘనంగా కోట్ల రాఘవేంద్రరెడ్డి జన్మదిన వేడుకలు

**ఆస్పరి,ఏప్రిల్ 11,ప్రభాతవార్త :** టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి,ఆలూరు తెదేపా ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మల తనయుడు కోట్ల రాఘవేంద్రరెడ్డి జన్మదిన వేడుకలు తెదేపా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఆస్పరి స్థానిక గాంధీపార్కులో సొసైటీ మాజీ డైరెక్టర్ కృష్ణయాదవ్,మాజీ మండల కన్వీనర్ ఎస్ తిమ్మన్న,రామచంద్రరెడ్డిలు కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కీ.శే మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్‌రెడ్డి మనవడు మాజీ కేంద్ర మంత్రి కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మల తనయుడు భావితరాల యువతరం నాయకుడైన కోట్ల రాఘవేంద్రరెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సతీష్‌కుమార్,రాజ్‌కుమార్,రాఘవేంద్ర,నాగన్న,ఈశ్వర్,బాలు, చిదానంద,రాజు,నాగేంద్ర, రంగ స్వామి, వీరేష్,నరేష్,మారేష్,హంపయ్య తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు వచ్చిన ఎమ్మెల్యేకు సమస్యలతో స్వాగతం పలికిన సిపిఎం నాయకులు

**ఆదోని రూరల్,ఏప్రిల్ 11,ప్రభాతవార్త :** మండల పరిధిలోని పాండవగల్ గ్రామంలో మంగళవారం ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డికి సిపిఎం నాయకులు సమస్యలతో స్వాగతం పలికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యేకు అందచేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేశులు,సిపిఎం మండల కార్యదర్శి కె లింగన్నలు మాట్లాడుతూ మా గ్రామంలో సుమారు 20ఎకరాల పెద్దచెరువు భూస్వామి ఆక్రమణలో ఉందని ఇది కోర్టులో పెండింగ్‌లో ఉందని కావున ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని పరిష్కరించాలన్నారు. 40ఏళ్లుగా పేదలకు ఇళ్ల స్థలం ఇవ్వలేదని కావున వెంటనే ఇళ్ల స్థలాలు ఇపి ్పంచాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో సుమారు 200మందికి పైగా విద్యార్థులు ఉంటే కేవలం ఇద్దరే టీచర్లు ఉన్నారని వెంటనే మరో నలుగురు టీచర్లను ప్రభుత్వం నియమించాలన్నారు. అలాగే గ్రామంలో విద్యుత్,సిసిరోడ్డు,డ్రైనేజీ తదితర సమస్యలు ఉన్నాయని వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యేకు తెలిపారు. ఈ సమస్యలన్నింటినీ ఎమ్మెల్యే సాయి వివిధ శాఖలకు సంబంధించిన ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు రామాంజనేయులు,గ్రామ శాఖ కార్యదర్శులు కె గోవిందు,పాండు రంగ, ఎస్ అనిఫ్,వార్డు సభ్యులు మాభాష,కృష్ణ,హుస్సేని,సభ్యులు హనుమంతరెడ్డి,సానుభూతిపరులు పాల్గొన్నారు.

## రాజకీయ ప్రచార భేరిని జయప్రదం చేయండి

**- సిపిఎం జిల్లా నాయకులు కెపి నారాయణస్వామి**

**ఆలూరు,ఏప్రిల్ 11,ప్రభాతవార్త :** రాజకీయ ప్రచార భేరిని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా నాయకులు కెపి నారాయణస్వామి పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని జ్యోతిబసు భవనంలో సిపిఎం,సిపిఐ పార్టీల ఉమ్మడి సమావేశాన్ని సిపిఐ మండల కార్యదర్శి రామాంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి షాకీర్,సిపిఐ తాలుక నాయకులు భూపేష్,కెపి నారాయణస్వామిలు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి చేసిన ద్రోహానికి రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 14 నుండి 30వ తేదీ వరకు సిపిఎం,సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాజకీయ ప్రచార భేరిని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల ముందు ఉంచడం కోసం ఈ పొలిటికల్ క్యాంపేన్ చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్రంలోని అధికార,ప్రతిపక్ష పార్టీలైన వైకాపా,తెదేపా,జనసేన పార్టీలు బిజెపి పార్టీకి కొమ్ము కాస్తున్నాయని ఆరోపించారు. విద్యుత్ చార్జీలు, చెత్త,ఆస్తి పన్ను పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యావిధానం,పారిశ్రామిక విధానాలను అస్తవ్యస్తం చేసి ఆదానీ లాంటి వారికి కొమ్ము కాసి రాష్ట్ర సంపదను అప్పగిస్తున్నారని మండిపడ్డారు. ధరలు పెరిగి రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం నాలుగేళ్ల నుండి నవరత్నాల గురించి చెప్పిందే చెబుతుంది తప్ప రాష్ట్ర అభివృద్ధి,ఉపాధి,నిరుద్యోగం గురించి మాట్లాడడం లేదని పేర్కొన్నారు.

## ఘనంగా మైపర్ ఫార్మసీలో జ్యోతిరావు పూలే జయంతి



**కర్నూలు విద్య, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలోని మైపర్ ఫార్మసీ కళాశాల యందు మహాత్మ జ్యోతిరావు పూలే యొక్క జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్య క్రమంలో కళాశాల యొక్క డైరెక్టరు డా.ఆదిమూలపు సతీష్ పాల్గొన్నారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతిరావు పూలే యొక్క గొప్పతనం గురించి, స్త్రీ యొక్క విద్యా ప్రాముఖ్యత గురించి వివరించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈకార్యక్రమం మైపర్ ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డా.కె సతీష్ అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

## సామాజిక విప్లవకారుడు మహాత్మాజ్యోతిరావు పూలే

**పగిడ్యాల, ఏప్రిల్ 11,ప్రభాతవార్త :** మహాత్మాజ్యోతిరావు పూలే సామాజిక విప్లవ కారుడనీ పలువురు వక్తలు అన్నారు. స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో మంగళవారం మహాత్మాజ్యోతిరావు పూలే జయంతి సందర్భగా ఆయన చిత్రపటానికి జెడ్పీటిసి పుల్యాల దివ్య, ఎంపిపి మండ్ల మల్లేశ్వరి, ఎంపిడిఓ బివి.రమణ, మండల విస్తరణాధికారి పుల్లయ్య పూలమాలువేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మాజ్యోతిరావు పూలే కుల అసమానతలు లేని సమసమాజా నిర్మాణాం కోసం జీవితాంతం కృషిచేశారనీ, ఆయన సేవలు చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచివుంటాయన్నారు. నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తనకు ముగ్గురు గురువులనీ వారు బుద్ధుడు, కబీర్, మహాత్మాజ్యోతిరావు పూలే అనీ ప్రకటించుకున్నారన్నారు. అంబేద్కర్ " శూద్రులెవరు ?" అనె గ్రంథాన్ని మహాత్మాజ్యోతిరావు పూలేకు అంకితం ఇస్తూ " ఆధునిక భారత సమాజంలో మహాత్మాజ్యోతిరావుపూలే అందరికంటే గొప్ప శూద్రుడుహిందూ సమాజంలో ఆధిపత్య కులాలవారి బానిసలుగా క్రింది కులాల వారిలో తమ బానిసత్వ విముక్తికోసం క్రింది కులాల వారిలో చైతన్యం రగిలించారన్నారు,ఈ కార్యక్రమంలో ఎపిఎం శ్రీనివాసులు, ఎపిఓ మద్దిలేటి,మండల అభివృద్ధికార్యాలయం సిబ్బంది, జాతీయ ఉపాధి కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావ్ పూలేకు ఘన నివాళీలు

**వెలుగోడు,ఏప్రిల్ 11,ప్రభాతవార్త:** బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన మహాత్మ జ్యోతిరావ్ పూలే 197వ జయంతి సందర్భంగా వైకాపా నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో వైకాపా సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్‌రెడ్డి మాట్లాడుతు అణగారిన వర్గాల కోసం ఆయన అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో మహిళోద్దరణకు కృషి చేశారన్నారు. బడుగులకు సమాన హక్కులను పొందడానికి సత్యశోధక్ సమాజ్‌ను స్థాపించారన్నారు. ఆయన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వైకాపా మండల నాయకులెఉ, బీసి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పి కోటకొండలో మా నమ్మకం నువ్వే జగన్..

**దేవనకొండ,ఏప్రిల్ 11,ప్రభాతవార్త :** మండల పరిధిలోని పి కోటకొండ గ్రామంలో మంగళవారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కౌలుట్ల చెన్నకేశవ స్వామి ఆలయ చైర్మన్ హనుమంతరెడ్డి,సచివాలయ కన్వీనర్లు లక్ష్మణస్వామి,మీనగ కృష్ణ,రామానాయుడు,అలంకొండ రంగడులు మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న ఈ నాలుగేళ్ల పరిపాలన మరియు సంక్షేమం గురించి వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించిన ఘనత సిఎం జగన్‌కే దక్కిందని కావున ప్రజలు మరోసారి ఆదరించాలన్నారు.

## మహాత్ముని సేవలను స్మరించుకుందాం తెదేపా నాయకులు

**ఆత్మకూరు ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** ఆత్మకూరు పట్టణం లో ని తెలుగుదేశం పార్టికార్యలయనందు మాజీ ఎమ్మేల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ఆదేశానుసారం మహత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్బంగా ఆత్మకూరు పట్టణం లో ని తెలుగుదేశం పార్టికార్యలయనందు ఆయన చిత్రపటానికి తెలుగుదేశం పార్టి పట్టణ అద్యక్షులు వేణుగోపాల్,మండల అద్యక్షులు శివప్రసాద్‌రెడ్డి పూలమాల వేసి నివాలు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ సాధికార కమిటి సభ్యులు రమేష్‌గౌడ్,పట్టణ ప్రదాన కార్యదర్శి అబ్దులాపురం భాష,నియోజకవర్గ బిసి సెల్ కార్యదర్శి వడ్డె మురళి, నాయకులు సుబ్బరాజు,సతీస్, రమణారెడ్డి,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గోని విజయవంతంచేయడం జరిగింది.

## విచ్చలవిడిగా బెల్ట్ షాప్ విక్రయాలు

**- ఛోద్యం చూస్తున్న అధికారులు**

**జూపాడుబంగ్లా, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** ఎక్కడపడితే అక్కడ..తాగినోడుకి తాగినంత..మందు కావాల్సినంత దొరుకుతుంది. ఏ ఊర్లో చూసినా, ఏ సందుల్లో చూసినా బెల్టుషాపులు పుట్టగొడుగులా వెలుస్తున్నాయి. పగలు రాత్రి అనే తేడా లేకుండా వాటిని బహిరంగంగా విక్రయిసు ్తన్నారు. జూపాడుబంగ్లా మండలంలోని ఆయా గ్రామాల్లో మద్యం బెల్టుషాపుల ద్వారా ఇష్టారాజ్యంగా విక్రయిస్తున్నారు. అధికారులు మాత్రం బెల్టుషాపుల నిరా ్వహణపై ఉక్కుపాదం మోపుతామని చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో ఒక్కోక్క గ్రామంలో మూడు నుండి ఐదు మద్యం బెల్టుషాపులు కొనసాగుతున్నాయి. ఈ విషయం ఎస్ఈబి,పోలీసు శాఖలకు తెలిసినా..పట్టిపట్టనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు విన్పిస్తున్నాయి. నామమాత్రంగా అప్పుడపుడు దాడులు నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారన్న విమర్శలు ఉన్నాయి. మద్యం షాపుల్లో పనిచేసే సబ్బంది నిభందనల ప్రకారం మద్యం విక్రయించ కుండా చేతివాటం ప్రదర్శిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. క్వాటర్ సీసాకు అదనంగా రూ 10 నుండి 20లు చెల్లిస్తే ఎంత మద్యమైనా ఇస్తారని మద్యం ప్రియులు బహిరంగంగా చర్చించుకు ంటున్నారు. సంబందిత అధికారులు మద్యం బెల్టుషాపుల విషయాన్ని మరిచి పోయారనే విమర్శలు వ్యక్తం మవుతున్నాయి. అయితే గ్రామాల్లో మద్యం ధరలను మాత్రం ఇష్టారాజ్యంగా పెంచి అమ్మకాలు సాగిస్తున్నారు. దీంతో మద్యం ప్రియులు తప్పని పరిస్థితుల్లో ధర ఎంతైనా కొనుగోలు చేసి తాగాల్సిన దుస్థితి నెలకొంది. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి బెల్టుషాపులను అరికట్టాలని పలువురు మహిళలు కోరుతున్నారు.

## మహత్మ జ్యోతిరావు పూలే ఆశయాలు కొనసాగిద్దాం

**నందికొట్కూరు,ఏప్రిల్ 11,ప్రభాతవార్త:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహత్మ జ్యోతిరావ్ పూలే ఆశయాలను కొనసాగిద్దామని తెలుగుదేశం పార్టీ నాయకులు పిలుపు నిచ్చారు. మంగళవారం జ్యోతిరావ్ పూలే 197వ జయంతి సంధర్భంగా రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జయసూర్య ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు కులం పేరుతో తరతరాలుగా అన్ని రకాలుగా అణిచివేతకు, వివక్షతకు గురైన బడుగు బలహీన వర్గాలలో ఆత్మస్తైర్యం కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బాస్కర్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి షకీల్‌అహ్మద్, ఐ టిడిపి ముర్తుజావలి, క్లస్టర్ ఇనచార్జ్ న్యాయవాది జాకీర్‌హుశ్శేన్, మాజీ సర్పంచ్ కలీలుల్లాబేగ్, కళాకర్, బ్రహ్మం, ఎల్లయ్యచారి, నరసింహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌యులో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**కర్నూలు విద్య, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** రాయలసీమ యూనివర్శిటిలో మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం ఈ రాణి కార్యక్రమానికి అధ్యక్షత వహించగా వర్శిటి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఏ ఆనందరావు మాట్లాడుతూ కుల అజమాయిషిని ప్రశ్ ్నించిన సాంఘీక విప్లవకారుడు విదే ్య మానవాళి అభ్యున్నతికి సోపానమని శ్రమించిన నాయకుడు, అసమానతలపై యుద్ధం, కుల అహంకారానికి గట్టుపెట్టు మహత్మ పూలే అని కొనియాడారు. వారి త్యాగఫలితమే ఈరోజు బడుగు, బలహీనవర్గాలు ఎంతో అభివృద్ధి పథంలో నడుస్తు ముందుకెళ్తున్నాయని కొనియాడారు. వివిధ వక్తలు ప్రసంగించిన ఈకార్యక్రమంలో రిజిష్టారు ప్రొఫెసర్ సుందరానంద పుచ్చ, మాజీ రిజిష్టారు ప్రొఫెసర్ మధుసూధన వర్మ, ప్రొఫెసర్ భరత్‌కుమార్‌లు పాల్గొన్నారు. ప్రొఫెసర్ ఎంఈ రాణి, ప్రిన్సిపాల్ అధ్యక్షతనోపన్యాసం చేశారు. పూలే గారి సేవలను జీవిత విశేషాల గురించి వివరించారు. అనంతరం వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు.

## కుల వివక్ష, అంటరాని తనంపై పోరాట యోధుడు మహాత్మ జ్యోతిరావు పూలే

**కర్నూలు విద్య, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** సమాజంలో కులవివక్ష, అంటరానితనంపై పోరాటం చేసి వెనుకబడిన బడుగు, బలహీనవర్గాల హక్కులు మహిళలకు విద్య అవకాశం కలి ్పంచిన గొప్ప సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని కర్నూలు జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పోలంకి రామస్వామి, కాళింగి నరసింహ వర్మలు పేర్కొన్నారు. మంగళవారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా కర్నూలు జిల్లా బిజెపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన మహాత్మజ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అరి ్పంచారు.కార్యక్రమంలో కర్నూలు అసెంబ్లీ కన్వీనర్ రంగస్వామి, మహిళా మోర్చ జిల్లా అధ్యక్షులు మాలతీ, ఎస్సీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షులు హవిలను బాబు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగనూరి రాఘవేంద్ర, వెంకట హరి, జిల్లా కార్యదర్శి భగత్, రాష్ట్ర సంచార జాతుల సెల్ కన్వీనర్ చంద్రశేఖర్, నాయకులు చింతలపాలి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు

**పగిడ్యాల, ఏప్రిల్ 11,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం పడమర ప్రాతకోట గ్రామపంచాయతీలో తాగునీటి సమస్య నెలకొందనీ అధికారులకు ప్రాతకోట ఎస్సీకాలనీ వాసులు ఫిర్యాదు చేశారు.స్పందించిన అధికారులు మంగళవారం మండల అభివృద్ధి అధికారి బివి. రమణ, కాలనీని సందర్శించారు. నూతనంగా తాగునీ పరిష్కారం కోసం ఒక హ్యాండ్ బోరు ఏర్పాటు చేసి తాగునీటి పరిష్కరించాలనీ సర్పంచ్ పిట్టల శేషమ్మకు సూచించారు. అదేవిధంగా ప్రాతకోటలో హ్యాండ్ బోర్లుఏమైనా వుంటేత్వరగా మరమ్మత్తులు చేపట్టి వినియోగంలోకి తీసుకుని వచ్చేందుకు చర్యలు తీసుకోవాలనీ పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణాధికారి పుల్లయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## సమసమాజం కోసం పోరాడిన మొట్టమొదటి భారతీయుడు జ్యోతిరావు పూలే

**నంద్యాల టెక్కె, ఏప్రిల్ 11, ప్రభాతవార్త::** సమసమాజం కోసం సత్యాగ్రహం ద్వారా పోరాడిన మొట్టమొదటి భారతీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని ఏపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.చింతల మోహన్‌రావు తెలిపారు. జ్యోతిరావు పూలే 197వ జయంతిని పురస్కరించుకుని పద్మావతినగర్‌లోని పూలే విగ్రహానికి కాంగ్రెస్ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డా.మోహన్‌రావు మాట్లాడుతూ పూలే గొప్ప సాంఘిక విప్లవకారుడు అని సమాజంలో బడుగు, బలహీన వర్గాల కోసం, నిస్సహాయ స్థితిలో ఉన్న స్త్రీల హక్కులకై పోరాడి వారికి స్వేచ్ఛా స్వాతంత్ర్యం కల్పించిన మహనీయుడు అన్నారు. సమాజంలో మహిళలు చదువుకోవాలన్న నినాదంతో మహిళా విద్య కోసం కృషి చేసిన వ్యక్తి పూలే అన్నారు. సత్యాగ్రహ మార్గాన్ని ఆచరణలో పెట్టిన తొలి భారతీయుడు పూలే అని పుట్టుకతోనే మానవులందరూ సమానమని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అన్నారు. ఈకార్యక్రమంలో నంద్యాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి చింతలయ్య, ఏపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఊకొట్టు వాసు, జిల్లా బీసీ కమిటి అధ్యక్షులు వడ్డె రామకృష్ణ, కోశాధికారి ఎస్‌వైడి.ప్రసాద్, నాయకులు కరాటే బాలకృష్ణ, ఆనందరావు, కృష్ణ, చాబోలి సలాం తదితరులు పాల్గొన్నారు.

## సాంబవరంలో వృషభరాజ పోటీలు

**నంద్యాల విద్య, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** పునరుత్థాన పండుగను పురస్కరించుకొని గోస్పాడు మండలం సాంబవరంగ్రామంలో వృషభరాజ పోటీలు నిర్వహించారు. ఈపోటీల్లో ప్రముఖ చిన్నపిల్లల వైద్యులు డా.జూపల్లె రాకేష్‌రెడ్డితో పాటు జూపల్లె ప్రభాకర్‌రెడ్డి, జూపల్లె జనార్ధన్‌రెడ్డి, సర్పంచ్ ఐజయ్య, మాజీ ఎంపిపి మాలే చిన్నరాజన్న, పబ్బతి దేవసహాయం, జమాలు, వెంకటస్వామి, ప్రకాశం, జయరాజులు పాల్గొన్నారు. ఈసందర్భంగా డా.రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ ఈస్టర్ పండుగ సందర్భంగా కులమతాలకతీతంగా ఈ వేడుకలు నిర్వహించుకున్నామని కొత్త సాంప్రదాయానికి నూతన ఒరవడికి సాంబవరం గ్రామం ఆదర్శంగానిలిచిందన్నారు. క్రైస్తవుల పండుగ అయినప్పటికి సంఘ పెద్దలు, యువజన సంఘాల అద్వర్యంలో ఈ వృషభరాజ పోటీలు ఘనంగా నిర్వహించారు. గెలుపొందిన ఎండ్ల జతలకు మధు చిన్నపిల్లల ఆసుపత్రి అదిపతి డా.జూపల్లె రాకేష్‌రెడ్డి రూ.45 వేలు మొదటి బహుమతిగా ప్రకటించారు. రెండవ బహుమతిగా జేపి ఇన్‌ఫ్రాస్ ప్రాజెక్టు ఎండి జూపల్లె ప్రభాకర్‌రెడ్డి రూ.35 వేలు ప్రకటించారు. పోటీలు ప్రశాంతంగా నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఎద్ల పందేములకు గ్రామస్థులు అన్ని సౌకర్యాలు సమకూర్చారు. పండుగల నాడు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం మంచి సాంప్రదాయంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. యువ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## అవినీతికి పాల్పడుతున్న పీల్డ్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకోండి

**హొళగుంద, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎండి హళ్లి గ్రామ పీల్డ్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకోవాలని ఆ గ్రామానికి చెందిన రంగస్వామి ఎంపిడిఓ దాసునాయక్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా మంగళవారం గ్రామానికి చెందిన రంగస్వామి విలేకర్లతో మాట్లాడుతూ ఎండి హళ్లి గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ వివిధ పథకాల్లో అవినీతి దుర్వినియోగానికి పాల్పడుతున్నాడని ఆరోపించారు. గత ప్రభుత్వంలో ప్రభుత్వం మంజూరు చేసిన మరుగుదొడ్లను కట్టకుండానే అక్రమ బిల్లులు చేసుకుని స్వాహా చేశారని పేర్కొన్నారు. అవినీతికి పాల్పడిన ఫీల్డ్ అసిస్టెంట్‌ను వెంటనే తొలగించి అతని స్థానంలో మరొకరిని నియమించాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైకాపా నాయకులు తిక్కన్న, రంగస్వామి తదితరులున్నారు.

## అధికారులు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలి

**దేవనకొండ, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** మండల ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాలని ఎంపిపి లక్ష్మీదేవి సూచించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో ఎంపిడిఓ గౌరీదేవి ఆధ్వర్యంలో ఎంపిపి లక్ష్మీదేవి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ మురళీమోహన్ మాట్లాడుతూ వేసవి దృష్ట్యా తాగునీటి సమస్య తలెత్తకుండ ముందస్తు చర్యల్లో భాగంగా మండలంలో జలజీవన్ మిషన్ కింద 44బోర్లు అలాగే మంత్రి నిధుల ద్వార 15బోర్లు వేస్తున్నామన్నారు. ఏపిఓ కృష్ణమూర్తి మాట్లాడుతూ జాబ్‌కార్డు కలిగిన ప్రతిఒక్కరు వంద రోజుల పనిదినాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తహశీల్దార్ వెంకటేష్ నాయక్ మాట్లాడుతూ మండలంలో 42రేషన్ షాపులు ఉన్నాయని ఇంటివద్దకే రేషన్ సరుకులు సరఫరా చేస్తున్నామని తెలియజేశారు. వ్యవసాయాధికారి సురేష్‌బాబు మాట్లాడుతూ ఖరీఫ్‌సీజన్‌కు అవసరమయ్యే 10వేల క్వింటాళ్ల వేరుశనగ ప్రతిపాదనలు పంపామని రైతులు పత్తివిత్తనాలు కొనేటప్పుడు బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. అంగన్‌వాడి సూపర్‌వైజర్ సుమిత్రమ్మ మాట్లాడుతూ తల్లి కాని తండ్రి కాని లేకున్న 18సం॥లలోపు ఉన్న పిల్లలు మిషన్ వాత్సల్య పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వెలమకూరు గ్రామ సర్పంచ్ భాస్కర్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులకు ఉన్న గౌరవం దక్కడం లేదని సభాదృష్టికి తీసుకొచ్చారు. అలాగే పంచాయతీ తీర్మాణం లేకుండ పనులు ఎలా చేస్తారని అధికారులు నిలదీశారు. ఈ సర్వసభ్య సమావేశంలో ఎంఈఓ రంగస్వామి, ఈఓపిఆర్‌డి సూర్య నారాయణ, సిహెచ్ఓ భాగ్యలక్ష్మి, ఆర్ఐ విష్ణుమాదవ్, పంచాయతీ రాజ్ ఏఈ రంగస్వామి, అంగన్‌వాడి సూపర్‌వైజర్ సుమిత్ర, ఎంపిటిసిలు తిమ్మప్ప, లక్ష్మీదేవి, రాముడు, తపాల శ్రీనివాసులు, మాదక్క, సర్పంచ్‌లు సోమశేఖర్‌రెడ్డి, మల్లయ్య, రంగస్వామి, భాగ్యమ్మ, పద్మావతి, భాస్కర్, మహేశ్వర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు రాముడు, శివ శంకర్ సింగ్, విమల, తులసి, మోహిని తదితరులు పాల్గొన్నారు.

## రైతులు సేంద్రీయ ఎరువులు వాడుకోవాలి

**ఆలూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** రైతులు సేంద్రీయ ఎరువులు వాడుకోవాలని కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ సుజాత అన్నారు. మంగళవారం పట్టణంలోని సహజ వనరుల శిక్షణ కేంద్రంలో ఎఫర్ట్ మరియు డికెపి ఆస్ట్రియా సంస్థ ఆధ్వర్యంలో ఆలూరు ప్రాంతంలోని రైతులకు భూసంరక్షణ, నీటి వనరుల వినియోగం, సస్య రక్షణ, విత్తనాలపై రైతులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రోగ్రాం కోఆర్డినేటర్ సుజాత మాట్లాడుతూ రసాయన ఎరువులు వాడకం వలన నేల సారవంతం కోల్పోతుందన్నారు. కావునరైతులు సేంద్రీయ ఎరువులు వాడుకోవాలని అందుకు పచ్చరొట్టె ఎరువులైన పిల్లి పెసర, జీడుగ వంటి వాటిని వేసుకోవాలన్నారు. అలాగే పొలంలో ఎరువు గుంతలు తవ్వుకుని ఎరువు తయారు చేసుకోవాలని సూచించారు. ఎఫర్ట్ కోఆర్డినేటర్ భనోదయ మాట్లాడుతూ మండలంలో 12గ్రామాల్లో వాతావరణ పరిస్థితులకు అనుకూల మరియు సహజ వనరుల వినియోగం అనే పథకాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో పచ్చరొట్టె ఎరువు విత్తనాలు, పిల్లి పెసర కూడా ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిపి రిలయన్స్ ఫౌండేషన్ సంస్థ ప్రతినిధి నాగరాజు, సర్పంచ్‌లు మల్లికార్జున, సుధాకర్‌రెడ్డి, హరికృష్ణ, రవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధి, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే

**హొళగుంద, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** విద్యాభివృద్ధి, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని ఎంపిడిఓ దాసునాయక్ అన్నారు. మంగళవారం మహాత్మ జ్యోతిరావు పూలే 196వ జయంతిని పురస్కరించుకుని స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, మహిళా విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే అన్నారు. కులం పేరుతో ఎన్నో ఏళ్లుగా అణచివేతకు గురవుతున్న వెనుకబడిన బలహీన వర్గాల ప్రజలకు ఆయన ఎంతో ధైర్యం నింపారన్నారు. కులవివక్షతకు వ్యతిరేకంగా పోరాడి కోట్లాదిమంది హక్కులను కాపాడిన ఘనత ఆయనకే చెల్లుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ భక్తవత్సల్య, పంచాయతీ సెక్రటరీ షఫీవుల్లా, తిక్కన్న, సీనియర్ అసిస్టెంట్ రవీంద్రబాబు, రంగస్వామి, మల్లయ్య, శంకర్, పంచాయతీ సెక్రటరీ శేషాద్రి తదితరులున్నారు.

## కలెక్టర్‌ను కలిసిన జిల్లా పంచాయతీ రాజ్ చాంబర్ అధ్యక్షులు అరుణ్‌కుమార్

**దేవనకొండ, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** నూతన కర్నూలు జిల్లా కలెక్టర్‌గా భాద్యతలు చేపట్టిన సృజనని మంగళవారం కర్నూలు జిల్లా పంచాయతీ రాజ్ చాంబర్ అధ్యక్షులు, తెర్నేకల్ గ్రామ సర్పంచ్ అరుణ్‌కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌తో మాట్లాడుతూ తెర్నేకల్ గ్రామ చరిత్ర గురించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

## మహిళల భద్రతకు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలి - ఎన్‌ఎఫ్ఐడబ్ల్యూ

**నంద్యాల టెక్కె, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, దాడులను నిరోధించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు తీసుకువచ్చి మహిళలకు భద్రత కల్పించాలని ఎన్‌ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గాభవాని డిమాండ్ చేశారు. నంద్యాలలోని తహశీల్దారు కార్యాలయంలోని నిశాంత్ భవన్‌లో మంగళవారం జరిగిన ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో దుర్గాభవాని మాట్లాడారు. ఏపీలో 1936లో మహిళా సమాఖ్య ఆవిర్భవించిందని దేశంలో మహిళల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తాను అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు భద్రత కల్పించేందుకు చట్టాలు తీసుకువస్తానని, మద్యపానం నిషేధం, దిశ చట్టం అమలు వంటి ఎన్నో హామీలు ఇచ్చి నేడు వాటిని అమలు చేయడం విఫలమయ్యారని ఆరోపించారు. వంటగ్యాస్, నిత్యావసర ధరలు పెంచి పేద, మధ్య తరగతి మహిళలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు మహిళల భద్రతకై చట్టాలు తీసుకురావాలని లేని పక్షంలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెద్దఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగా ఎ.నారాయణమ్మ, ఉపాధ్యక్షురాలుగా లక్ష్మీదేవమ్మ, కోశాధికారిగా సుశీలమ్మతో పాటు ఇతర సభ్యులను ఎన్నుకున్నారు. ఈసమావేశంలో ఏపీ చేతివృత్తుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబాఫకృద్దీన్, నాయకులు సుంకయ్య, సోమన్న, భాస్కర్, సుబ్బరాయుడుతోపాటు డోన్, నంద్యాల, మహానంది, ఆళ్లగడ్డ, ఆత్మకూరు, గోస్పాడు నుండి పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## యాచకుడి డబ్బులు దోచుకున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

**ఆలూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన ఆలూరు నియోజకవర్గంలోని ఎల్లార్తి గ్రామంలో వెలసిన శ్రీ షేక్షావలి, షాషావలి దర్గాలో బిక్షాటన చేస్తు అనారోగ్యం బారిన పడిన మహమ్మద్ షరీఫ్ అనే యాచకుడి దగ్గర నుండి రూ.3లక్షల20వేలు దోచుకున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా నాయకులు నారాయణస్వామి, హొళగుంద మండల సిపిఐ కార్యదర్శి వెంకటేష్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని జ్యోతిబసు భవనంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ అనారోగ్యంతో ఉన్న యాచకుడు మహమ్మద్ షరీఫ్‌కు తన డబ్బుతోనే అధికారులు ఆసుపత్రిలో చికిత్స అందించాలన్నారు. రాష్ట్రంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన ఎల్లార్తి షేక్షావలి, షాషావలి దర్గాకు ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుండి భక్తులు తమ మొక్కులు తీర్చుకోవడానికి ప్రతి అమావాస్య, గురువారం రావడం ఆనవాయితీగా మారిందన్నారు. ఎల్లార్తిలో యాచకులకే సరైన భద్రత లేని పరిస్థితి ఏర్పడిందన్నారు. వచ్చిన భక్తులను కొంతమంది నిలువుదోపిడికి గురి చేస్తున్నారని సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భక్తులు ఉచితంగా సేదతీర్చుకోవడానికి, నిద్రించడానికి భక్తుల కొరకు సత్రాలు కట్టిస్తే ఆ సత్రాలకు రుసుం చెల్లించాలని లేకపోతే ఇక్కడుండటానికి వీలులేదని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే

**హొళగుంద, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని సిద్ధార్థ స్కూల్ కరస్పాండెంట్ సిద్ధార్థ అన్నారు. మంగళవారం జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఉచిత వైద్యశిబిరంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులవివక్ష నిర్మూలనకు, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి పూలే చేసిన కృషి మరువలేనిదన్నారు. మతపరమైన అడ్డంకులు తొలగించి సమానత్వాన్ని పెంపొందించే లక్ష్యంలో సత్యశోధక్ సమాజమే సామాజిక సంస్కరణ ఉద్యమాన్ని స్థాపించారన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త రాజాపంపన్నగౌడ్, సుశీల, కలాం, పవన్‌కుమార్, భవాని, మూర్తి, గాయత్రిలు పాల్గొన్నారు.

## పూలే ఆశయ సాధనకై శ్రమిద్దాం ; బీజేపీ నాయకులు

**ఆదోనిటౌన్, ఏప్రిల్11, ప్రభాతవార్త ;** జ్యోతిరావుపూలే ఆశయ సాదనకు ప్రతిఒక్కరు పాటుపడాలని బీజేపీ ఆదోని అసెంబ్లీ కన్వీనర్, మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌జైన్, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు మలేకర్‌లు పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం స్థానిక బీజేపీ కార్యాలయంలో ఓబీసీ మోర్చా పట్టణాధ్యక్షుడు బాలాజీ ఆధ్వర్యంలో పూలే జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బలహీనవర్గాల హక్కుల, అభివృద్ధి కోసం నిరంతరం బ్రిటీష్ ప్రభుత్వంతో పోరాటం చేశారని గుర్తు చేశారు. వారి ఆశయ సాధన కోసం ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలో ఉన్న కేంద్ర్రరభుత్వం ప్రస్తుతం గ్రామ ప్రాంతాల్లో విద్యకు దూరంగా ఉన్న తల్లిదండ్రులను కోల్పోయిన బాలబాలికలను గుర్తించి వారి విద్యాభివృద్ధికి కృషి చేసేందుకు మిషన్ వాత్సల్య పథకం ద్వారా నెలకు రూ.4 వేలు మంజూరు చేస్తుందన్నారు. బడుగు, బలహీనవర్గాల అభివృద్ధికి బీజేపీ పార్టీ పాటుపడుతుందని స్పష్టం చేశారు. అంతకముందు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అరిప ంచారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్ల కార్యదర్శి నాగరాజుగౌడ్, బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి ఉరుకుందుగౌడ్, నాయకులు శ్రీనివాస ఆచారి, యువరాజ్, మునిస్వామి, ముఖేష్, బాలాజీ, ఉషారాజ్ తదితరులు పాల్గొన్నారు.

## 14న కబడ్డీ పోటీలు

**ఆదోనిలీగల్, ఏప్రిల్11, ప్రభాతవార్త ;** భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేడ్కర్ 132వ జయంతి సందర్భంగా ఈనెల 14వ తేదీన మదర్‌థెరిస్సా స్కూల్ పక్కన అయ్యప్పనగర్‌లో అండర్-19 కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్లు న్యూగాంధీనగర్, క్రాంతినగర్ అంబేడ్కర్ విగ్రహ కమిటీ వ్యవస్థాపకులు, నాయకులు తెలిపారు. గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.10 వేలు, రెండో బహుమతి రూ.5 వేలు చొప్పున అందజేస్తామన్నారు. ఆసక్తి గల వారు ఎంట్రీఫీజు రూ.500 చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈనెల 13వ తేదీలోపు ఎంట్రీఫీజు చెల్లించి పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 6300971994, 9490642774 నంబర్‌లను సంప్రదించాలన్నారు.

## ఘనంగా పొలిమేర శ్రీ పెద్దమ్మ తల్లి బోనాల పండుగ

- ప్రత్యేక పూజలు నిర్వహించిన బీసీ ఇందిరారెడ్డి

**బనగానపల్లెరూరల్, ఏప్రిల్11, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని యనకండ్ల గ్రామంలో వెలసిన పొలిమేర శ్రీ పెద్దమ్మ తల్లి బోనాల పండుగను ఆ గ్రామ ప్రజలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. యనకండ్ల గ్రామానికి చెందిన టీడీపీ నాయకుల ఆహ్వానం మేరకు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా బీసీ ఇందిరారెడ్డి గ్రామానికి చేరుకోగానే గ్రామ నాయకులు ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం బీసీ ఇందిరారెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ యనకండ్ల గ్రామానికి రావడం ఎంతో ఆనందంగా ఉందని యనకండ్ల గ్రామం అంటే బీసీ కుటుంబానికి ఎంతో ప్రేమ, ఆప్యాత, అనురాగమని ఆమె పేర్కొన్నారు. అదే విధంగా శ్రీ పెద్దమ్మ తల్లి ఆశీస్సులు బనగానపల్లె నియోజకవర్గ ప్రజలు, యనకండ్ల గ్రామ ప్రజల పై ఎల్లవేళలా ఉండి పంటలు బాగా సమృద్ధిగా పండి రైతులతోపాటు ప్రజలందరు సంతోషంగా ఉండాలని ఆమె పెద్దమ్మ తల్లిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బల గోపాల్‌రెడ్డి, బీసీ మదనభూపాల్‌రెడ్డి, గ్రామ టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు, ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని ఇంటికి పంపించండి - ఏఐకేఎస్

**బేతంచెర్ల, ఏప్రిల్11, ప్రభాతవార్త:** దేశంలోని రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని ఆల్ ఇండియా కిసాన్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు సుబ్బరాయుడు పిలుపునిచ్చారు. ఆల్ ఇండియా కిసాన్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం నందు ఆల్ ఇండియా కిసాన్ సభ మండల నాయకులు నీలి వెంకటకృష్ణారెడ్డి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుబ్బరాయుడు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పై ఈనెల 5వ తేదిన ఢిల్లీ రామ్‌లీలా మైదానంలో 5లక్షల మంది రైతులు, కౌలు రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలతో నిరసన తెలిపినా ప్రభుత్వానికి చీమకుట్టినట్లయిన లేదని ఆయన అన్నారు. బీజేపీ ప్రభుత్వం అంబానీ, అదానీ వంటి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తుందన్నారు. దేశంలో రైతులు, పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎన్ని రకాలుగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకున్న పాపానపోలేదన్నారు. ఇలాంటి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు వెంకటసుబ్బయ్య, పరమేశ్వరరెడ్డి, మహమ్మద్ రఫి, ఈశ్వర్‌రెడ్డి, మద్దయ్య, చిన్నరాముడు, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు

**బనగానపల్లె, ఏప్రిల్11, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు మంగళవారం మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలను చరిత్రశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ స్వర్ణలతాదేవి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా పూలే మహారాష్ట్ర కేంద్రంగా అణగారిన వారి కోసం ఎనలేని సేవలు చేశారని ఆమె పేర్కొన్నారు. అనంతరం కళాశాల చరిత్ర అధ్యాపకులు బడేసాహెబ్ మాట్లాడుతూ 19వ శతాబ్దంలో ఉన్న అనేక సాంఘిక దురాచారాలను ఎదుర్కొని సమాజోద్ధరణకు నడుం బిగించిన సామాజిక విప్లవకారుడు పూలే అని కొనియాడారు. స్త్రీ చదువు కోవడం ద్వారానే సమాజంలో మార్పు సాధ్యపడుతుందన్నారు. దేశంలోని మొట్టమొదటిసారిగా స్త్రీల కొరకు పాఠశాలలను స్థాపించిన ఘనత పూలేకు దక్కుతుందన్నారు. అదే విధంగా వితంతువులు గర్భం దాల్చినప్పుడు వారికి ధైర్యాన్ని, రక్షణను కల్పించిన గొప్ప సంఘసంస్కర్త అని గుర్తు చేశారు. మతగ్రంథాల చాటున అణగారిన జాతులను అణిచివేయడాన్ని ప్రశ్నించి సమాజంలో హేతుబద్ధ ఆలోచన విధానానికి పునాదులు వేశారన్నారు. సత్యశోధక్ సమాజాన్ని స్థాపించి సత్యాన్ని ప్రచారం చేశారన్నారు. అదే విధంగా అంటరానివారిని సృష్టించిన వ్యవస్థను గులాంగిరి రచన ద్వారా ప్రజలను మేల్కొలిపారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు జె.వసుందరమ్మ, టి.విజయ్‌కుమారి, సుధాకర్‌రెడ్డి, ఉమామహేశ్వరరెడ్డి, కౌసల్యాదేవి, నరేంద్రనాథ్‌రెడ్డి, జి.నీతమ్మ, వరలక్ష్మి, వహీదా, మహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీడిపి కార్యలయంలో జ్యోతిరావు పూలే జయంతి

**ఎమ్మిగనూరు క్రైం, ఏ ప్రిల్ 11 ప్రభాతవార్త:** పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యలయంలో మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర టీడిపి ఉపాధ్యక్షులు డాక్టర్ బివి జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు మహాత్మ జ్యోతిరావు పూలే 196వ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పూలే చిత్రపటానికి పూలమాలా వేసి నివాళి ఆర్పించారు, ఈసందర్బంగా మైనార్టి నాయకులు ఫారుక్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే అణగారిన బడుగు బలహిన మైనారిటీ మహిళలు అభ్యున్నతి, అంటరానితనంపై ఎన్నో ఉద్యమాలు చేసి నవసమాజం స్తాపనకు కృషిచేసిన మహనీయుడున్నారు. మహనీయుల ఆశయ సాదాన కోరకు యువత ముందుకు రావాలని వారి అడుగుజాడాలో నడుచుకోని దేశ భవిష్యతకు ముఖ్య కారుకులగా ఎదగాలని తెలిపారు, ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు

**కోడుమూరు, ఏప్రిల్ 11, ప్రభావార్త ః** స్థానిక పాతబస్టాండు ప్రాంగణంలో మంగళవారం కోడుమూరు సర్పంచ్ భాగ్యరత్నమ్మ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావుపూలే 197వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముందుగా సర్పంచ్ భాగ్యరత్న, పంచాయతీ పాలక వర్గం, వామపక్షపార్టీల నాయకుల సమక్షంలో జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మహాత్మా జ్యోతిరావుపూలే బడుగు బలహీన వర్గాల ప్రజల హక్కుల సాధనకు చేసిన కృషిని కొనియాడారు. సమాజయంలో కులవివిక్షత, అంటరాని తనంపై పోరాటాలు చేయడంతో పాటు, వెనుకబడిన తరుగతుల హక్కుల సాధనకు, మహిళలకు విద్యావకాశ హక్కును కల్పించిన గొప్ప సంఘసంస్కర్త అని మనన చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అజయ్‌భాస్కర్, పంచాయతీ వార్డు సభ్యులు అద్దుగల ప్రతాపరెడ్డి, రవీంద్ర, లాయర్ సోమశేఖర్, ఆంద్రయ్య, హుస్సే నప్ప, ముస్తాఫా, జయన్న, రాముడు, జయ్యన్న, ఈరన్న, ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## మారుమూల గ్రామాల్లో సందడి చేస్తున్న జగనన్నే మా భవిష్యత్తు..

**మూగలదొడ్డి(కోసిగి), ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయా లేదా అని తెలుసుకునే కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన జగనన్నే మా భవిష్యత్తు నినాదంతో చేస్తున్న ఇంటింటి ప్రచారం మారుమూల గ్రామాల్లో సైతం సందడి చేస్తుందని మండల ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డి తెలిపారు.. మంగళవారం మండల పరిధిలోని మూగలదొడ్డి గ్రామంలో నూతన సర్పంచ్ కురువ శివమ్మ అధ్యక్షతన జగనన్నే మా భవిష్యత్తు-మా నమ్మకం నువ్వే జగనన్న అనే కార్యక్రమంలో మురళీమోహన్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరికి అర్థమయ్యేలా వివరించడం జరిగిందన్నారు..అంతేకాక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు అందిస్తున్న పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని ఆరా తీసారు..మరీ ముఖ్యంగా ఇంటింటి గడపకు స్టిక్కర్ అతికించడంతో పాటు సంక్షేమ క్యాలెండర్‌ను అందించారు..ఈ కార్యక్రమంలో రిలియన్స్ కో-ఆర్డినేటర్ భీమేష్, వైఎస్సార్‌సీపీ గ్రామనాయకులు సోమేష్, రమేష్, అంజినయ్య, ఉసేని, లక్ష్మయ్య, రామిరెడ్డి, మల్లికార్జున, తిరుమల, తదితరులు పాల్గొన్నారు..

**మంచినీటి కొళాయి ప్రారంభం:** మూగలదొడ్డిలో రిలియన్స్ సంస్థ నేతృత్వంలో మంచినీటి పైపులను ఏర్పాటు చేసి కొళాయిలను సర్పంచ్ శివమ్మ అధ్యక్షతన మురళీమోహన్‌రెడ్డి ప్రారంభించారు.. గతంలో ఈ గ్రామంలో మంచినీటి బోరు ఉన్నప్పటికి పైపులైన్ లేకపోవడంతో పలు ఇబ్బందులు పడినట్లు, దీంతో ఈ విషయాన్ని రిలియన్స్ ఫౌండేషన్ దృష్టికి తీసుకెళ్లగా వారు పైపు లైన్లను వేయించి కొళాయిలను ఏర్పాటు చేసారని గ్రామపెద్ద కురువ సోమేష్ తెలిపారు.. ఈ

## పేదలకు సహాయకారిగా ఉండాలి

**ప్యాపిలి ఏప్రిల్11(ప్రభాతవార్త):** పేదలకు సహాయకారిగా ఉండాలని మసీదు కమిటి అధ్యక్షులు మస్తాన్‌ఖాన్ అన్నారు. స్థానిక జామియా మసీదులో పేద ముస్లీం మహిళకు మంగళవారం హైదరాబాద్‌కు చెందిన ఇస్మాయిల్ చీరెలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా మసీదు కమిటి అధ్యక్షులు మాట్లాడుతూ హైదరాబాద్‌లో స్థిరపడిన ఇస్మాయిల్, కుమారుడు జాకీర్ ప్రతి సంవత్సరం రంజాన్ మాసంలో మహిళలకు చీరెలు, ముస్లీం బాలురకు దుస్తులు, బాలికలకు స్కార్ప్‌లు పంపిణి చేస్తున్నారని వివరించారు. అదే విధంగా 33 మందికి రూ300చోప్పున ఫించన్ అందించినట్లు తెలిపారు. రంజాన్ మాసంలో నిరుపేదలకు అండగా నిలిచి సహాయం చేయడం ప్రతి ముస్లీం కర్తవ్యమని గురు_ చేశారు. పవిత్రమైన రంజాన్ మాసంలో మానవసేవ చేయడం బాధ్యతగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లీం కమిటి నాయకులు గపూర్, మహబూబ్‌బాష, రహంతుల్లా, తాజుద్దీన్, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే 196వ జయంతి వేడుకలు

**కోవెలకుంట్ల, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** కోవెలకుంట్ల పట్టణంలోని ఇడోరు స్టేడియం నందు గల మాజీ యంపిపి వాసగిరిపెద్దయ్య కార్యాలయం నందు జ్యోతిరావు పూలే 196వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలుఅఖిలబారత కార్మిక సంఘంల రాష్ట్రనాయకుల కరీంభాష కుందూ పరివాహక గ్రామీణఅబివృద్ధి సంస్థ అధ్యక్షులు అప్పపోగు వెంకటసుబ్బయ్య నేతృతంలో నిర్వహించారు. ఈసందర్భముగా పూలే మహా నాయకుడని అయన అనగారిన కులాల కోసం నిత్యము శ్రమించిన వ్యక్తిగా అబివర్ణించారు. ఈకార్యక్రమంలో అప్పపోగు చిన్నసుబ్బరాయుడు మొగసాల పెద్దనర్శసయ్య పోలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కట్టుబడి కుళాయి కుటుంబానికి అండగా ఉంటాము

**కోవెలకుంట్ల, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** మా పార్టి క్రమశిక్షణ కలిగిన కార్యకర్త కట్టుబడి కుళాయిని అయన కుటుంబానికి అండగా ఉంటామని బిసి ఇందరమ్మ చెప్పారు. మంగలవారము కోవెలక్లు పట్టణంలోని కట్టుబడి కుళాయి తండ్రిదస్తగిరి(90) మృతి చెందారు విషయం తెలిసిన వెంటనే బిసి ఇందిరమ కోవెలకుంట్లకు చేరుకుని మృతి దేహనికి నివాల్లు అర్పించారు. అనంతరము అమె మాట్లాడుతూ కుళాయి క్రమశిక్షణ కలిగిన కార్యకర్తఅని అయన తండ్రి మృతి చెందడము చాలా బాదకరమని చెప్పారు. అందుకే కుళాయి కుటుంబానికి అన్ని విదాలు అండగా ఉంటామని చెప్పారు. ఈమె మాజీ మార్కెట్ యాడు చైర్మన్ గడ్డంనాగేశ్వరరెడ్డి పెనుగొండ రాజశేఖరు తదితరులు ఉన్నారు.

## విస్తృతంగా జగనన్నే మా నమ్మకం కార్యక్రమాలు

**కోడుమూరు, ఏప్రిల్ 11, ప్రభావార్త ః** కోడుమూరు మండలంలో ఆయా గ్రామాలలో రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న జగనన్నే మా నమ్మకం అనే కార్యక్రమాలను వైసీపీ శ్రేణులు విస్తృతంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం పట్టణంలో నాల్గవ సచివాలయంలో ఆ పార్టీ శ్రేణులు ఇంటింటికి తిరుగుతూ ఇళ్లకు జగనన్న స్టిక్కర్స్‌ను అంటించి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు. వైకాపా ప్రభుత్వం నుంచి ప్రతి ఇంటికి అందిన ఫలాలు గురించి ప్రజలకు గుర్తు చేస్తూ ప్రజలను చైతన్య వంతులను చేస్తున్నారు. వైకాపా అమలుపరుస్తున్న పథకాలను చూసి ఓర్వలేక ప్రతి పక్షపార్టీలు చేస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు వివరిస్తన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు అద్దుగుల ప్రతాప్‌రెడ్డి, వాలెంటీర్ భారతి, కర్ణ, వెంకటేశ్వర్లు, సోమశేఖర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావుపూలే

- ప్రతిఒక్కరు జ్యోతిరావుపూలేనే ఆదర్శంగా తీసుకోవాలి ; ఇన్‌చార్జి హెచ్‌ఎం దస్తగిరమ్మ

**గడివేముల, ఏప్రిల్11, ప్రభాతవార్త ;** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారంనాడు మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు మహాత్మాజ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జ్యోతిరావుపూలే గొప్ప సంఘసంస్కర్త, కులవివక్షపై పోరాటం జరిపిన మహనీయుడని బాలికల విద్యకు పెద్దపీట వేసి పాఠశాలలను నెలకొల్పి బాలికల విద్యకు కృషి చేసిన మహనీయుడని, సమ సమాజ నిర్మాణం కోసం సత్యశోధక్ సమాజ్ అనే సంస్థను నెలకొల్పి సమాజ శ్రేయస్సుకు ఎంతో కృషి చేసిన గొప్ప వ్యక్తి అని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం దస్తగిరమ్మ, ఉపాధ్యాయులు కళ్యాణ్, నాగన్న, హేమేంద్ర, షాహిద్, రెహానా, జగదీష్‌లు పాల్గొన్నారు.

**- మండల పరిషత్ కార్యాలయంలో :** మహాత్మాజ్యోతిరావు పూలే జయంతి వేడుకలను మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శివమల్లేశ్వరప్ప, ఈఓపీఆర్‌డీ ఖాలిక్‌బాషా ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల పరిషత్ సిబ్బంది పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

**- దుర్వేసి గ్రామంలో :** మండలంలోని దుర్వేసి గ్రామంలో బీసీ సెల్ అధ్యక్షులు అంగజాల కృష్ణయాదవ్ ఆధ్వర్యంలో మహాత్మాజ్యోతిరావుపూలే జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అంగజాల శ్రీనివాసులుయాదవ్, బీసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **- గని గ్రామంలో :** మండలంలోని గని గ్రామంలో మహాత్మాజ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఏపీఎంబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గని ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ప్రతిఒక్కరూ జ్యోతిరావుపూలే బాటలో నడవాలని పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

**బేతంచెర్ల, ఏప్రిల్11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అన్ని సామాజిక వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జగనన్న విద్యాకానుక స్టాక్ పాయింట్ స్టేట్ అబ్జర్వర్ శ్రీనివాసులు అన్నారు. మంగళవారం పట్టణంలోని జెడ్పీ పాఠశాల నందు ఉన్న స్టాక్ పాయింట్‌ను ఆయన పరిశీలించారు. అనంతరం 2023-24 విద్యా సంవత్సరానికి జగనన్న విద్యాకానుక కింద అందించనున్న సామాగ్రిని పంపిణీ చేసేందుకు ఎంపిక చేసిన ఏడు క్యాడర్ల అధికారులతో ఆయన సమీక్షించారు. ఆయనతోపాటు అసిస్టెంట్ ఏఎంవో, ఎంఈవో సోమశేఖర్ తదితరులు ఉన్నారు.

## అవుకులో సర్వసభ్య సమావేశం

**అవుకు, ఏప్రిల్11, ప్రభాతవార్త:** అవుకు పట్టణంలోని ఎంపిడివో ఆజాంఖాన్ అధ్యక్షతన మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అవుకు ఎంపిపి చల్లా రాజశేఖర్‌రెడ్డి, అవుకు జెడ్పిటిసి చల్లా శ్రీలక్ష్మిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపిపి చల్లా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్నిశాఖల అధికారులతో కలిసి మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి, ఇంకా చేయాల్సిన అభివృద్ధి పనుల మీద ప్రజాప్రతినిధుల సమస్యలను తెలుసుకుని వాటికి పరిష్కారాన్ని అడిగి తెలుసుకున్నారు. అలాగే గత మూడు నెలల క్రితం వచ్చిన సమస్యల పరిష్కారం ఏ మేరకు చేశారో నివేదికను అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి వస్తే వాటిని నిర్లక్ష్యం చేయకుండా అభివృద్ధికి సహకరించి మండల ప్రజల మన్ననలను పొందాలని ఆయన తెలియజేశారు. అలాగే గ్రామీణ ప్రాంతాలల్లో మంచినీటి సరఫరా, విద్యుత్, ఉపాధి హామీ, స్త్రీ, శిశు సంక్షేమం, వ్యవసాయం, విద్య, వైద్య శాఖలకు చెందిన సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్‌బాబు, ఎంఈవో శ్రీధర్‌రావు, డాక్టర్ వినోద్‌కుమార్, ఏవో ప్రసాదరావు, విద్యుత్ ఏఈ పక్కీరయ్య, పంచాయతీరాజ్ ఏఈ గౌస్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కరీముల్లా, ఈవోఆర్డీ కృష్ణవేణి, వెటర్నరీ డాక్టర్ పార్వతి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

**పత్తికొండ, ఏప్రిల్11, ప్రభాతవార్త:** పత్తికొండ పట్టణంలో నాలుగు స్తంభాల మండపం వద్ద కేవీపీఎస్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలేను ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయాల కోసం బడుగు, బలహీన వర్గాల కోసం ఆయన ఎంతో కృషి చేశారన్నారు. ఇలాంటి మహనీయులను యువత, ప్రజలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అలాగే టీడీపీ కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. అదే విధంగా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థల కార్యాలయాల్లో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.

# అభివృద్ధే లక్ష్యంగా వైసీపీ ప్రభుత్వ అడుగులు : ఎమ్మెల్యే



**అవుకు, ఏప్రిల్11, ప్రభాతవార్త:** అవుకు మండలంలోని గుండ్లశింగవరం గ్రామంలో మంగళవారం పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం జరిగింది. ఈ అభివృద్ధి పనులను ప్రారంభించడానికి ముఖ్య అతిథులుగా నంద్యాల ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిలు హాజరయ్యారు. మొదట గ్రామపెద్దలు, ప్రజలు ముఖ్య అతిథులకు ఘనస్వాగతం పలికారు. అనంతరం గ్రామ పరిధిలోని నూతనంగా నిర్మాణం చేపట్టిన సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రం, హెల్త్ సెంటర్, మండల ప్రాథమిక పాఠశాల భవనం, రెండు అంగనన్‌వాడీ భవనాలను ముఖ్య అతిథులు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అభివృద్ధే లక్ష్యంగా అడుగులు వేస్తుందని తెలిపారు. అనంతరం వైసీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌ను మొదటిస్థానంలో ఉంచిందని ఆయన తెలియజేశారు. ఒకవైపు ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తునే మరోవైపు అభివృద్ధిలో సైతం రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. విద్య, వైద్య రంగాలల్లో మునుపెన్నడు లేని విధంగా అభివృద్ధి కనిపిస్తుందని ఆయన అన్నారు. మరోవైపు రైతులకు అన్ని విధాలుగా చేయూతనందిస్తూ రైతులను ఆదుకోవడం జరుగుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వం టీడీపీ ప్రభుత్వాల మధ్య బేధాలను ప్రజలు గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అలాగే ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగం పై మునుపెన్నడు లేని విధంగా మార్పు తెచ్చిందని తెలియజేశారు. దేశంలో ఎక్కడాలేని విధంగా నాడు-నేడు కింద ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మార్చిన ఘనత ఈ ప్రభుత్వానికి సొంతమని ఆయన తెలియజేశారు. నిరుద్యోగులకు ఉద్యోగవకాశాలు కల్పించడంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా సచివాలయ వ్యవస్థ ద్వారా ఉద్యోగవకాశాలు కల్పించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. అంతేకాకుండా సచివాలయ, గ్రామ వలంటీర్ల వ్యవస్థను తీసుకువచ్చి లక్షలాది మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగవకాశాలు కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. అదే విధంగా ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసా కేంద్రాల ద్వారా రైతులకు ఎరువులను అందిస్తుందని తెలియజేశారు. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాల వల్ల వచ్చే ఎన్నికలల్లో వైసీపీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తుందని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, కాటసాని రామిరెడ్డి తనయులు కాటసాని శివనరసింహారెడ్డి, కాటసాని ఓబుళరెడ్డి, కాటసాని చంద్రశేఖర్‌రెడ్డి, కాటసాని ప్రసాదరెడ్డి, చల్లా సూర్య ప్రకాష్‌రెడ్డి, అవుకు ఎంపిపి చల్లా రాజశేఖర్‌రెడ్డి, అవుకు మండల జెడ్పీటీసీ సభ్యురాలు చల్లా శ్రీలక్ష్మి, అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, యువనాయకులు గుండ్లశింగవరం సర్పంచ్ కాటసాని రమాకాంత్‌రెడ్డి, కాటసాని రమా వెంకటేశ్వరరెడ్డి, ఎంపిటిసి పార్వతమ్మ, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## అంధులకు అండగా బీసీ రాజారెడ్డి



అంధులకు పింఛన్లు పంపిణీ చేస్తున్న బీసీ రాజారెడ్డి

**బనగానపల్లెరూరల్, ఏప్రిల్11, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని బీసీ గు రెడ్డి కాంప్లెక్స్ ఆవరణంలో కీ.శే.బీసీ గురెడ్డి, బీసీ లక్ష్మమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడు, బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి గత 14 సంవత్సరాల నుండి ప్రతినెల పూర్తిస్థాయిలో అంధుల సంఖ్యను దశలవారిగా పెంచుతూ తమ సొంత నిధులతో నియోజకవర్గంలోని 160 మంది అంధులకు నెలనెలా పింఛన్ ఇవ్వడం జరుగుతుంది. ఇటీవలే 14వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా 160 మందికి ఒక్కొక్కరికి రూ.500ల చొప్పున మొత్తం రూ.80వేలు బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి పంపిణీ చేశారు. అంధులకు అండగా ఉంటూ వారికి తన వంతు సహాయం అందించేందుకే ప్రతినెల తమ సొంత నిధులతో బీసీ రాజారెడ్డి పింఛన్ పంపిణీ చేస్తున్నారు. అంధత్వమనేది వారి శరీరానికేగాని మనస్సుకాదని కంటితో చూడలేకపోయిన మనస్సుతో ఊహించి గ్రహించుకునే శక్తి సామర్థ్యాలు అంధులలో ఉంటాయాని నేటి సమాజంలో అంధులను చిన్నచూపు చూడకుండా ప్రతిఒక్కరు వారికి అండగా నిలవాలని బీసీ రాజారెడ్డి పిలుపునిస్తున్నారు. సేవ భావంతో వారికి చేయూతనిచ్చి అన్ని విధాలా ప్రోత్సహించి అంధులు కంటిచూపు లేదనే భావం మరిచిపోయి మనోనేత్రాలతో జీవితాన్ని ముందుకు సాగించాలని ఆయన వారికి సూచిస్తున్నారు. ఎంతో మంది అంధులు బ్రెయిలీ లిపితో ఉన్నత చదువులు చదివి సివిల్ సర్వీసెస్‌లో ఉద్యోగాలు సంపాదించారని ఆయన గుర్తు చేశారు. అలాంటి వారిని ఆదర్శంగా తీసుకుని మిగతావారు ముందడుగు వేయాలని ఆయన ఆకాక్షించారు. అంధులు శారీరకంగా, మానసకంగా ధృఢంగా ఉన్నప్పుడే అనుకున్నది సాధించగలరన్నారు. ఇందులో భాగంగానే ఇటీవల నంద్యాలలోని సెయింట్ లూక్స్ అంధుల పాఠశాలలోని 19 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి నెలకు రూ.500ల చొప్పున ఐదు నెలలకు సంబంధించిన మొత్తం రూ.47,500లను పింఛన్ డబ్బులను అందజేశారు. ఇలా ఆర్థికంగా ఇబ్బందులు పడే పేదవారు, అనారోగ్యంతో బాధపడుతూ పనిచేయలేనివారితోపాటు అంధులకు ఆర్థిక సహాయం అందిస్తూ తన దాతృత్వాన్ని, సహాయ గుణాన్ని చాటుకుంటున్నట్లు పలువురు రాజారెడ్డికి అభినందనలు, ధన్యవాదాలు తెలుపుతున్నారు.

## బుక్‌కీపర్లకు పైసలు ఇవ్వాల్సిందేనా..

**ప్యాపిలి ఏఫ్రిల్11(ప్రబాతవార్త):** పొదుపు గ్రూపు మహిళలకు ప్రభుత్వం రుణాలను సున్నావడ్డీకే అందిస్తున్నది. మహిళలకు ఆర్థిక స్వాలంభనను కల్పించడం కోసం పొదుపు గ్రూపులకు అందిస్తున్న రుణాలలో బుక్‌కీపర్లు చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నారు. బ్యాంకులలో రుణాలు ఇప్పించడానికి కష్టపడితే ఐదువేల రూపాయలు ఎందుకివ్వరు అనే దబాయించి పొదుపు గ్రూపుల నుండి బుక్‌కీపర్లు వసూలు చేస్తున్నారు. ఇచ్చేది రుణాలు..వాటిలో పర్సేంటేజీలు ఇవ్వడం ఏమిటో అర్థం కావడం లేదని మహిళలు వాపోతున్నారు. ప్యాపిలి పట్టణంలోని వినాయక పొదుపు గ్రూపు బుక్‌కీపర్లు ఐదు వేల రూపాయలను ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని పొదుపు గ్రూపు మహిళలు తెలిపారు. బ్యాంకులో పొదుపులోన్ ఇపి ్పంచి ఐదు వేల రూపాయలను పట్టుకుని తమ చేతికి మిగిలిన సొమ్మును ఇచ్చారని పేర్కొన్నారు. తీసుకున్న రుణాలను బ్యాంకులకు వడ్డీతో సహ చెల్లించాల్సిందేనని, ఉచితంగా ఏమి ఇవ్వడం లేదని మహిళలు దబాయిస్తున్నారు. మండలంలో 1630 పొదుపు గ్రూపులు, పట్టణంలోని 416 పొదుపు గ్రూపులు ఉన్నాయని, ఐదువేల రూపాయలు ఇస్తేనే పొదుపు రుణాలు ఇప్పిస్తామని, లేకపోతే మీరే చేసుకోవాలని బుక్‌కీపర్లు బెదిరింపులకు దిగుతున్నారని మహిళలు వాపోతున్నారు. పైసలిస్తేనే పనులు చేస్తామని, లేకపోతే చేయమని చెపుతున్నారని తెలిపారు. పొదుపు గ్రూపు మహిళలకు ఆర్థికాభివృద్దిని కల్పించాలనే ఉద్దేశ్యంతో మహిళకు సున్నావడ్డీలు, వైఎస్ ఆసరా వంటి పథకాలు అమలు చేస్తూ రుణాలు ఇస్తుంటే బుక్‌కీపర్లు మాత్రం డబ్బులు తీసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. నెలనెల గ్రూపు లెక్కలు రాసినందుకు గాను బుక్‌కీపర్‌కు రూ250ల నుండి 300రూపాయల వరకు ఇస్తున్నామని తెలిపారు. బ్యాంకు రుణాలు, ప్రభుత్వం నుండి వైఎస్‌ఆర్ అసరా డబ్బులు జమ అయిన సమయాలలో ఐదు వేల రూపాయల నుండి ఆరువేల రూపాయల వరకు డిమాండ్ చేస్తున్నారని పొదుపు మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వినాయకగ్రూపు మహిళలు తమకు బుక్‌కీపర్ వద్దని అధికారులకు విన్నవిస్తున్నారు. అప్పులు చేసి నెలనెల వడ్డీలు కడుతూ ఇబ్బందులు పడుతుంటే వేలాది రూపాయలను ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న బుక్‌కీపర్లపై చర్యలు తీసుకోవాలని పొదుపు గ్రూపు మహిళలు కోరారు.

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ప్రజాగ్రహం

**కర్నూలు, ఏప్రిల్, 11 ప్రభాతవార్త :** కల్లూరు సబ్ రిజిస్టర్ కార్యాలయం పై జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏ పని చేయాలన్న అధికారులను సంతృప్తి పరచాల్సిందేనంటూ బహిరంగంగా విమర్శిస్తున్నారు. రిజిస్ట్రేషన్ల మొదలు చిన్నపాటి సవరణలు చేయాలన్న చేతులు తడపకపోతే పని కావడం లేదని వాపోతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే కార్యాలయ సిబ్బందిపై జనం తిరగబడే అవకాశం ఉంది. రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నతాధికారులు ఈ విషయంలో దృష్టి సారించి అధికారుల పనితీరులో మార్పు తీపుకురావలసిన అవసరం ఎంతైనా ఉంది. సాధారణంగా రిజిస్ట్రేషన్ సమయంలో కొన్ని కొన్ని అక్షర దొషాలు, తప్పులు జరుగుతుంటాయి. వాటికి సంబంధించి సరైన పత్రాలు చూపిస్తే సబ్ రిజిస్టర్ వాటిని సరి చేసే అవకాశం ఉంది. కానీ కల్లూరులో మాత్రం అలాంటి అవకాశం కాక లంచం తోనే జరుగుతుందని బాధితులు బహిరంగంగా చెబుతున్నారు. ఈ విషయంపై బహిరంగ విచారణకు కూడా తాము సిద్ధమేనని వారు అంటున్నారు. కల్లూరు సబ్ రిజిస్ట్రార్ నందు ఇల్లూరి స్వర్ణలత, 971/2010 డాక్యుమెంట్ నందు పేరులో తప్పులు జరిగాయి. ఎస్.రామకృష్ణ, 623/2023 నందు లింక్ దస్తావేజు నంబర్ లో తప్పులు జరిగాయి. ఈ సమస్యలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లిన ఫలితం లేదని లబ్ధిదారులు మీడియాతో ఆవేదన చెందారు. ఇంతవరకు సవరించిన దాఖలలు లేవు. ఈ విషయంపై సబ్ రిజిస్ట్రార్ లను నిలదీస్తే జిల్లా అధికారి, కన్సల్టింగ్ క్లర్క్ సెలవులో ఉన్నారని చెపుతూ కాలయాపన చేస్తున్నారు. ఈ ఎడిట్ ఇండెక్స్ వ్యవహారాన్ని ఒక ఆదాయ వనరుగా ఎర్పరచుకొని లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేయడం సరైంది కాదని అగ్రహం చెందారు. అధికారులకు ముడుపులు ఇచ్చే వారి పనులు త్వరగా చేస్తున్నారని, ఇవ్వలేని వారి సమస్యలు పరిష్కరించకుండా మనోవేదనకు గురిచేస్తున్నట్లు ఆరోపించారు. ఇలా ఎంతకాలం తమను అధికారులు తిప్పుకుంటారని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు తగు చర్యలు తీసుకొని సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

**వివరణ** ....డాక్యుమెంట్ల తప్పులను సరి చేసే విషయంలో ప్రజలను కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారన్న సబ్ రిజిస్టర్ చైతన్యరాయలును ప్రభాతవార్త వివరణ అడగడం జరిగింది. అయితే ఆయన పూర్తిస్థాయిలో వివరణ ఇవ్వకుండా అలాంటివి ఏమీ లేవు.. వచ్చిన వారికి అందరికీ సవరణలు చేస్తున్నామని తనదైన ప్రత్యేక ధోరణిలో సమాధానం ఇచ్చారు. ఇంకా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నరన్న విషయంపై సమాదానంగా అలాంటి పెండింగ్‌లు లేవన్నారు.

## చెత్తను వారం లోపు పూర్తిగా తొలగించాలి

**కర్నూలు, ఏప్రిల్, 11 ప్రభాతవార్త :** కలెక్టరేట్ కాంప్లెక్స్ లోని కార్యాలయాల కారిడార్స్ లో ఉండే చెత్తను వారం లోపు పూర్తిగా తొలగించాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు అన్ని శాఖల హెచ్‌ఓడి లతో జిల్లా కలెక్టర్ డా.జి.సృజన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లోని ఉన్న అన్ని కార్యాలయాలను తనిఖీ నిర్వహించడం జరిగిందని, పశు సంవర్థక శాఖ, సిపిఓ కార్యాలయాలు తప్ప మిగిలిన కార్యాలయాలు చాలా అపరిశుభ్రంగా ఉన్నాయని కలెక్టర్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కార్యాలయం అంటే దేవాలయంతో సమానమని, అలాంటి కార్యాలయాలు అపరిశుభ్రంగా ఉంటే సిబ్బంది ఎలా పనిచేస్తారని పేర్కొన్నారు. కలెక్టర్ కార్యాలయం అంటే అందరికీ ఆదర్శంగా ఉండాలని, అలాంటిది ఇక్కడే ఇలా ఉంటే మిగిలిన వారికి శుభ్రం గురించి ఏమని చెప్పగలం అని ఆమె అధికారులను ప్రశ్నించారు. స్వచ్ఛ భారత్ అమలు కలెక్టరేట్ లోనే సరిగా అమలు అవ్వడం లేదని తెలిపారు. ఏ శాఖ కార్యాలయానికి సంబంధించి ఆ కార్యాలయ సిబ్బంది వారి కార్యాలయాల కారిడార్లలో ఉండే చెత్తను తొలగించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు. పరిసరాల్లో ఉన్న చెత్తతో పాటు విరిగిపోయిన కుర్చీలు ఎల్డిస్ఫైల్స్, కాగితాలు అన్నీ సంబంధించి డిస్పోజ్ చేయాలని అధికారులను ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగేశ్వరరావు,.కలెక్టరేట్ కాంప్లెక్స్ లోని కార్యాలయాల అధిపతులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ద్విచక్రవాహనాలు



**కర్నూలు, ఏప్రిల్, 11 ప్రభాతవార్త :** దివ్యాంగులకు ద్విచక్ర వాహనాల అందించడం ద్వారా ప్రబుత్వం ప్రోత్సాహం అందిస్తోందని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన తెలిపారు. స్థానిక కలెక్టరేట్ ఆవరణంలోని కర్నూలు నియోజకవర్గానికి చెందిన దివ్యాంగులకు నూతన ద్విచక్ర వాహనాలను జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, కర్నూలు శాసనసబ్యులు హాఫీజ్ ఖాన్ చేతుల మీద వారికి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.జి.సృజన మాట్లాడు తూ రాష్ట్ర ప్రబుత్వం దివ్యాంగుల అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి నియోజకవర్గంలోని దివ్యాంగులకు ద్విచక్ర వాహనాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. దివ్యాంగులు ఎవరిపై ఆధారపడకుండా ఆత్మవిశ్వాసంతో స్వయంగా దూరప్రాంతాలకు వెళ్లి విధులు నిర్వహించుకునేందుకు గాను లక్ష ఇరవై వేల రూపాయల వ్యయంతో కూడిన ద్విచక్ర వాహనాలు ఉచితంగా వారికి అందజేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా కర్నూలు నియోజకవర్గానికి చెందిన 10 మంది దివ్యాంగులకు ద్విచక్ర వాహనాలు అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కర్నూలు శాసన సబ్యులు హాఫీజ్ ఖాన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రబుత్వం దివ్యాంగులకు అండగా ఉండేందుకు వాహనాలను మంజూరు చేసిందన్నారు. దివ్యాంగులు ఎందులోనూ తీసిపోరని, ఆత్మ విశ్వాసం తో ముందడుగు వేస్తున్నారని ఆయన ప్రోత్సహించారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని ఎమ్మెల్యే వారికి సూచించారు. కార్యక్రమంలో దివ్యాంగులు మరియు విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు శ్రీమతి విజయ, ఆర్టీఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి జ్యోతిరావు పూలే పోరాటం



**నంద్యాల క్రైం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి పోరాటాలు సాగించిన జ్యోతిరావు పూలే అని నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం జ్యోతిరావు పూలే 197వ జయంతిని పురస్కరించుకొని పద్మావతినగర్‌లోని మహత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అరి ్పంచారు. ఈసందర ్భంగా ఎమ్మెల్యే మట్లాడుతూ అసమాతలు రూపుమాపిన గొప్ప సంస్కకర్త అని కొనియాడారు. అంటరాని తనాన్ని నిర్మూలించి మంచి సమసమాజ స్థాపనకు స్పూర్తి దాతగా నిలిచిన గొప్ప వ్యక్తి అన్నారు. విద్యాభివృద్దికి ఆయన చేసిన సేవలు ఎనలేనివి అన్నారు. నంద్యాల ఇలాంటి జయంతి వేడుకలు జరుపుకోవడం ఎంతో శుభపరిణామం అన్నారు. అప్పట్లో మహిళలు విద్యావంతులైతే దేశాభివృద్ది చెందుతుందని మొదట తన సతీమణికి విద్య నేర్పించి మహిళా ఉపాధ్యాయురాలుగా పూలే తీర్చిదిద్దాం ్నారు. మహిళలను విద్యాభివృద్ధికి చేసిన కృషివల్లే నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, బెస్తసంఘం డైరెక్టరు చంద్రశేఖర్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాంషావలి, గంగిశెట్టి శ్రీదర్, డిఆర్వో పుల్లయ్య, కృష్ణమోహన్, బోయ రామకృష్ణ, పులికొండన ్న, మధుసాయి, వేణుగోపాల్‌నాయుడు, మేకల లింగ స్వామి, జిల్లెల శ్రీరాములు, రాజునాయుడు, వంకరి రామచం ద్రుడు, కు మ్మరి రాముడు, జాకీర్‌బాష, వైసీపీ కౌన్సిలర్లు, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

## కుల వ్యతిరేక సంస్కరణ కర్త జ్యోతిరావు పూలే



**నంద్యాల క్రైం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** జ్యోతిరావు గోవిందరావు పూలే భారతీయ సామాజిక కార్యకర్త, వ్యాపార వేత్త, కుల వ్యతిరేక సంస్కరణ కర్త అని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి అడిషనల్ ఎస్పీ రమణ, ఎస్‌బి సిఐ చంద్రబాబులు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఎస్పీ మాట్లాడుతూ గొప్ప రచయిత అన్నారు. అంటరాని తనం, కుల వివక్షత నిర్మూలన కొరకు మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. మహారాష్ట్రలోని సతార జిల్లాలో ఏప్రిల్ 11న 1827లో జన్మించారని పూనలో కూరగాయల వ్యాపారం చేసేవారని, జ్యోతిరావు తండ్రి, మేనమామలు పూల వ్యాపారులుగా ఉండేవారని అందుచేత జ్యోతిరావుకు పూలే అనిపేరు వచ్చిందని గుర్తుచేశారు. 1841లో జో ్యతిరావు పూనలోని స్కాటిస్ మిషన్ హైస్కూల్‌లో అడ్మిషన్ పొంది తన విద్యాభ్యాసాన్ని పూర్తిచేశారు. కేవలం 11 సంవత ్సరాల వయసులో సావిత్రిబాయి పూలేతో వివాహం జరిగింది. 19వ శతాబ్దాపు భారతదేశానికి చెందిన ప్రముఖ సంస్కరణ కర్త నిబందనలకు వ్యతిరేకంగా ఉద్యమానికి నాయకత్వం వహించేవారు. రైతులు ప్రజా హక్కుల కోసం నిరంతరం పోరాటం చేశారు. భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులుగా నిలిచారని తన జీవితాంతం బాలికల విద్యకోసం పోరాటాలు సాగించారన్నారు. ఆర్ఎస్ఐ సోమశేఖర్, వీరన్న, హర్షవర్ధన్‌రెడ్డి, అల్లా వుద్దీన్ ఎస్పీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటు పడిన మహనీయుడు జ్యోతిరావు పూలే



**నంద్యాల విద్య, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన మహత్మ జ్యోతిరావు పూలే చిరస్మరణీయుడని నంద్యాల నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. జ్యోతిరావు పూలే 197వ జయంతిని పురస్కరించుకుని భూమా బ్రహ్మానందరెడ్డి తన స్వగృహంలో నాయకులు, కార్యకర్తలతో కలిసిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే పద్మావతినగర్‌లోని మహత్మ పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా భూమా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మహత్మ జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో నడిచి ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. బాల్యవివాహాల నిర్మూలన కోసం, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి, పేదల అభ్యున్నతికి ఆయన సేవలను ఆదర్శంగా తీసుకుని సమసమాజ స్థాపనకు స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి బి.గోవిందనాయుడు, ఎస్సీసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి మద్దికెర కైలాష్‌లు మాట్లాడుతూ పూలే బాల్యవివాహాల అడ్డుకుని మహిళలు విద్యావంతులైతే దేశం అభివృద్ధి చెందుతుందని భావించి బాలికలకు మహిళా పాఠశాలను ఏర్పాటు చేసి తన భార్య ద్వారా విద్యను అందించడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈనెల 13 నుంచి జిల్లాలో యువగళం పాదయాత్ర : అన్ని ఏర్పాట్లు పూర్తి

**నంద్యాల, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర ఈనెల 13వ తేదిన నంద్యాల జిల్లాలో అడుగుపెట్టనుందని అందుకు ప్రతిఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని నంద్యాల టిడిపి జిల్లా అద్యక్షులు గౌరు వెంకటరెడ్డి పేర్కొన్నారు. తెలుగు యువత రాష్ట్ర అద్యక్షులు శ్రీరామ్ చిన్నబాబు, భూమా విఖ్యాత్‌రెడ్డి, పార్లమెంటు ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తెలుగుయుత అద్యక్షులు గోపాల్‌రెడ్డి అధ్వర్యంలో నంద్యాల్లో ప్రతే ్యక కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగు సంవత ్సరాలుగా వైసీపీ ప్రభుత్వం పేద ప్రజలకు అన్యాయం చేసిందని వారు పేర్కొన్నారు. ఇటీవల జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాష్ట్రస్థాయిలో మూడు స్థానాలు టిడిపి కైవసం చేసుకుందని పశ్చిమ రాయలసీమ టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి, కడప, కర్నూలు అనంతపురం జిల్లాల్లో జరిగిన ఎన్నికల్లో ఘనవిజయాన్ని ఇచ్చాయని రాయలసీమలో కూడ టిడిపి పాగ వేసిందనడానికి ఇదోక నిదర్శనమని పేర్కొన్నారు. జిల్లాలో యువగళం పాదయా త్రకు వస్తున్న లోకేష్‌కు కార్యకర్తలు ఘనస్వాగతం పలికేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని పేర్కొనా ్నరు. డోన్ నియోజకవర్గంలో ప్రారంభమయ్యే పాదయాత్ర చివరకు ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ముగిసి కడప జిల్లాకు వెళ్తుతుందని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలోను పాదయాత్ర ఉండే విధంగా రోడ్డుమ్యాప్ తయారుచేశామని అందుకు అనుగుణంగా పాదయాత్ర ఉంటుందని పేర్కొన్నారు. సమావేశంలో టిడిపి బిసిసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి బి గోవిందనాయుడు, కౌన్సిలర్ల, మాజీ కౌన్సిలర్లు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నంద్యాలలో వైకాపా జెండాను ఎగురవేస్తాం

**నంద్యాల, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో 2024 ఎన్నికల్లో నంద్యాలలో వైకాపా జెండాను ఎగురవేస్తామని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. నంద్యాల మండలం బిల్లల్లాపురం గ్రామంలో 89వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. గ్రామ వైకాపా నాయకులతో కలిసి గ్రామంలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల కరపత్రాలను గడపగడపకు తిరుగుతూ అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిశోర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దృఢ సంకల్పంతో పనిచేస్తున్నారని రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రవేశ పెట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం విజయవంతం అయిందన్నారు. గత తెదేపా హయంలో పోల్చుకుంటే నేడు వైకాపా ప్రభుత్వంలో అర్హులందరికి ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మెన్ మహేశ్వరరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మెన్ సిద్దం శివరాం, రాష్ట్ర బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్, గ్రామ సర్పంచు రమణమ్మ, ఎంపీటీసీ రామలక్ష్మమ్మ, వైకాపా నాయకులు శంకర్‌రెడ్డి, శ్రీరాములు, మద్దిలేటి, వెంకటసుబ్బయ్య, చిన్న రామకృష్ణారెడ్డి, పెద్ద రామకృష్ణారెడ్డి, శివరాంరెడ్డి, పుల్లారెడ్డి, భూమా వెంకటకృష్ణారెడ్డి, శేషిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సి.యం.సారు మా నమ్మకం నువ్వే

**నందికొట్కూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** సి.యం.సారే మా నమ్మకం మేము నీవెంటే నడుస్తాం అంటు జగనన్నే మా భవిషత్తు- మా నమ్మకం నువ్వే జగనన్న అంటు మహిళలు నియోజకవర్గం ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ వెంట నడిచారు. మంగళవారం పట్టణంలోని 10వ సచివాలయ పరిధిలోని 4, 25 వార్డులలో జరిగిన జగనన్నే మా భవిషత్తు కార్యక్రమానికి హాజరయిన ఎమ్మెల్యేకు మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్ల రబ్బాని, కౌన్సిలర్ జాకీర్‌హుశ్సేన్, మహిళలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ముందుగా ఎమ్మెల్యే మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి పురస్కారించుకొని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతు సంక్షేమ పథకాలు పార్టీలకు, కులమతాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి అంధించాము మీరు సంతృప్తి చెందారా, ఇంకా ప్రభుత్వం చేయాల్సిన వాటిపై మీ సలహాలు సూచనలు ఇవ్వండి వారిని ప్రశ్నంచగా వారు సంతృప్తిని వ్యక్తం చేస్తూ మాకు జగనన్న పాలనపై నమ్మకం ఉందని ఎమ్మెల్యేకు తెలిపారు. ఇంటి యజమాని అనుమతితో జగనన్న స్టిక్కర్లను ఎమ్మెల్యే స్వయంగా ఇంటి ముందర అతికించారు, ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ సగినేల ఉశేనయ్య, కౌన్సిలర్ దేశెట్టి సుమలత, ధర్మారెడ్డి, జిల్లా ఎస్సీ విజిలెన్స్ మానటిరింగ్ కమిటీ సభ్యులు దిలీప్‌రాజ్, పట్టణ మహిళా కార్యదర్శి డా.వనజ, వైకాపా నాయకులు దేశెట్టి శ్రీనువాసులు, రిటైర్డ్ ఎస్సై జాన్, తమ్మడపల్లి విక్టర్‌బాబు, పట్టణ సి.ఐ.విజయబాస్కర్, ఎస్సై ఎన్.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

## అంధకారంలో రైతుభరోసా కేంద్రం

**హాలహర్వి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** రైతులకు సకాలంలో వ్యవసాయ సేవలు, సలహాలు, సూచనలు అందించాలనే లక్ష్యంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం రూ.లక్షలు ఖర్చుచేసి ప్రతి గ్రామంలో రైతుభరోసా కేంద్రాలను ఏర్పాటు చేసింది. అయితే రైతుభరోసా కేంద్రాల్లో విద్యుత్, తాగునీటి సౌకర్యం, తదితర సౌకర్యాలు లేకపోవడంతో సిబ్బంది అవస్థలు పడుతున్నారు. సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. వివరాల్లోకి వెళితే మండలంలోని విరుపాపురం రైతుభరోసా కేంద్రం గత 6నెలల క్రితం రూ.30లక్షలతో నిర్మించారు. అయితే రైతుభరోసా కేంద్రానికి విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో సిబ్బంది అవస్థలు పడుతున్నారు. గ్రామాల్లో రైతులు పంటనమోదు కార్యక్రమం, ఇన్‌పుట్ సబ్సీడీ తదితర వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి అయితే రైతుభరోసా కేంద్రంలో విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో కంప్యూటర్లు పనిచేయడం లేదని సిబ్బంది వాపోతున్నారు. దీంతో రైతులు మండల కేంద్రమైన హాలహర్వి వ్యవసాయ కార్యాలయానికి వచ్చి పంట నమోదు, ఇన్‌పుట్ సబ్సీడీ, ఈకెవైసి తదితర పనులు చేసుకుంటున్నారు. రైతుభరోసా కేంద్రంలో విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో రైతులకు ఎలాంటి సేవలు అందించలేకపోతున్నామని అగ్రికల్చర్ అసిస్టెంట్ వాపోతున్నారు. రైతుభరోసా కేంద్రాన్ని విద్యుత్ సౌకర్యం కల్పించాలని పలుమార్లు పంచాయతీ అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని వ్యవసాయాధికారి వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆర్‌బికె కేంద్రానికి విద్యుత్ సౌకర్యం కల్పించాలని రైతులు, వ్యవసాయాధికారులు కోరుతున్నారు.

## ఓల్డ్ గైనిక్ బ్లాక్ ట్రై ఏజ్ విభాగంలో కోవిడ్ మాక్ డ్రిల్.....

**కర్నూలు క్రైమ్, ఏప్రిల్, 11, ప్రభాతవార్త :-** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల కోవిడ్ సన్నద్ధ భాగంగా మంగళవారం మాక్ డ్రిల్ పలు విభాగాలైన ట్రై ఏజ్ ఏరియా జగన్న ప్రాణ వాయువు ఆక్సిజన్ ప్లాంట్ మరియు లిక్విడ్ ఆక్సిజన్ ప్లాంట్‌సర్జికల్ స్టోరలలో మాక్ డ్రిల్ నిర్వహించినట్లు ఆసుపత్రి ఇంచార్జ్ సూపరిటెంట్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలోని కోవిడ్ కేసులు ఏవైనా ఎమర్జెన్సీగా వచ్చిన వాటిపై పమర్ధవంతంగా ఎదుర్కోవడానికి సిద్దంగా ఉన్నామని తెలిపారు. కోవిడ్ ఫోర్త్ వేవ్ వస్తే ఎలా ఎదుర్కోవాలో మాక్ డ్రిల్ ద్వారా తెలియజేశారు దీనిలో భాగంగా మంగళవారం నిర్వహిస్తున్న కరోనా మాక్ డ్రిల్‌లో వైద్యాధికారులు డాక్టర్లు నర్సులు వైద్య సిబ్బంది అందరూ పాల్గొన్నట్లు తెలిపారు. ఓల్డ్ గౌనిక్ బ్లాక్ ట్రైఏజ్ ఏరియా కోవిడ్ పేషేంట్లకు కొరకు 40 బెడ్స్ వెంటిలేటర్స్ మరియు 40 ఆక్సిజన్ ఫోర్స్ రెడి చేసాము వారికి కావాల్సిన మందులు అన్ని అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కేసులు పెరిగున ఎడల మరిన్ని బెడ్స్ అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. జగనన్న ప్రాణ వాయువు ఆక్సిజన్ ప్లాంట్ మరియు లిక్విడ్ ఆక్సాజన్ ప్లాంట్ ఆక్సిజన్ నిలువలు ఆక్సిజన్ యొక్క సామర్థ్యాన్ని పరిశీలించి వాటి గురించి ఆరా తీశారు. సర్జికల్ స్టోర్‌ను పరిశీలించి అనంతరం పిపి కిట్స్ మాస్కులు ఎమర్జెన్సీ మెడిసిన్స్ గ్లౌజెస్ పల్ ఆక్స్ మీటర్స్ సిద్ధంగా అందుబాటులో ఉండాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించినట్లు తెలిపారు. ఆసుపత్రి డిప్యూటి సిఎస్ఆర్ఎంఓ డా హేమానలిని వైద ్య అద్యాపకులు డా.రామ్ శివ నాయక్ అడ్మినిస్ట్రేటర్స్ డా.శివబాల నగాంజన్ డా. కిరణ్ వైద్యులు మరియు నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## మా జగనన్న మళ్లీ.... నువ్వే మా ముఖ్యమంత్రి



**నందవరం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో తమకు ఎంతో మేలు జరిగిందని సొంతికల సాకారం అయిందని మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలో నందవరం గ్రామం ఎస్సీ కాలనీలో మంగళవారం ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే స్వయంగా ప్రజల మధ్యకు రావడం గ్రామంలో విశేషంగా మారింది. ఎమ్మెల్యే స్వయంగా ఫోన్ల నుంచి మిస్‌కాల్ ఇప్పించి ప్రభుత్వ పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఆయన ఇంటి తలుపులకు జగన్ స్టిక్కర్లను అతికించారు. జగనన్న ప్రభుత్వంలో తమకు ఎంతో మేలు జరిగిందని మధ్యవర్తి ప్రమేయం లేకుండా నేరుగా తమ ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. సొంతింటి కల సాకారం కావడంతో జీవితంలో జగనన్నను మరువలేమని మహిళలకు ఎమ్మెల్యేకు వివరించారు. కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ ఉపసర్పంచ్ శివారెడ్డి గౌడ్, ధర్మకారి నాగేశ్వర్‌రావు, సర్పంచ్ తోట సావిత్రి, జడ్పిటిసి నిఖీల్ చక్రవర్తి, ఎంపిటిసి బసమ్మ, సామేలు, మాజీ జడ్పిటిసి కనకవీడు లక్ష్మీకాంతరెడ్డి, ముగతి సర్పంచ్ గొల్ల విరుపాక్షిరెడ్డి, కైరవాడి చాంద్, నందవరం వైసీపీ నాయులు రమేష్‌గౌడ్, ఎల్లా గౌడ్, దత్త గౌడ్, లింగమూర్తి, చంద్, పోంప్పయ్య, బంగారి, చుక్క బుడ్డ మల్లేష్, ఉప్పర్ రమేష్, నరేష్, గోపాల్, రామకృష్ణ, నాగరాజు ఆదాము శాంతరాజు, బుజ్జిబాబు, సుందర్ రాజు గృహసారధులు వాలంటీర్లు, బూత్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు పూలమాలతో సన్మానం



**తుగ్గలి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలో గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా హాజరైన పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మకు ఆ గ్రామ వైసిపి నాయకులు సుధాకర్ అతని సతీమణితో కలిసి ఎమ్మెల్యే తన ఇంటి వద్దకు రాగానే సంక్షేమ పథకాల బుక్‌లెట్ తీసుకుని కృతజ్ఞత భావంతో పూలమాల వేసి ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.